
# వేకువ సమయం

సంపుటి: 14 సంచిక: 177

VEKUVA SAMAYAM TELUGU DAILY

* Mahabubnagar * Hyderabad * Miryalaguda & Rangareddy సంపాదకులు : కె.భాస్కర్‌రావు రూ.2.00/- పేజీలు 8 తేది: శుక్రవారం 24 జూలై 2026





**సమయం ప్రతినిధి:** నీట్ పేపర్ లీక్‌కు కేంద్రం బాధ్యత వహించాలంటూ ఉద్యమిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) జులై 24న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చింది. ఇటీవలి జంతర్‌మంతర్–పార్లమెంటు ర్యాలీ సందర్భంగా యువతపై పోలీసుల కర్కశత్వాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిరసనకు పిలుపునిచ్చినట్టు తెలిపింది. ఈ కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు, ఇతర ఏర్పాట్లకు సిద్ధం కావాలని యువతను కోరింది. పేపర్ లీక్ అంశంపై చర్చకు తాము సిద్ధమని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ మరో నిరసన కార్యక్రమానికి సిద్ధం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నిరసన కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు పొందేందుకు, ఏర్పాట్లు చేసేందుకు విద్యార్థి సంఘాలు, యూత్ ఆర్గనైజేషన్లు కలిసి పనిచేయాలని సీజేపీ పిలుపునిచ్చింది. నీట్ పేపర్ లీక్ అంశంలో సీజేపీ డిమాండ్స్ గురించి ఈ నిరసనల్లో బహిరంగంగా చదవాలని పేర్కొంది. బాధితులకు సంఘీభావంగా ఇంక్విలాబ్ జిందాబాద్, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేయాలని కూడా సూచించింది. నిరసనల్లో కేవలం సానుకూల నినాదాలను మాత్రమే చేయాలని చెప్పింది. ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొంది. నిరసనకు అనుమతి ఉన్న ప్రాంతాలకే పరిమితం కావాలని, ట్రాఫిక్‌కు ఆటంకాలు లేకుండా చూసుకోవాలని సూచించింది. రెచ్చగొట్టే చర్యలకు స్పందించవద్దని కూడా పేర్కొంది.




**సమయం ప్రతినిధి:** నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ రేపటికి వాయిదా పడింది. రాజ్యసభను కూడా మధ్యాహ్నం మూడు గంటల వరకూ వాయిదా పడింది. నీట్ పేపర్ లీక్ ఉదంతానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని పట్టుబట్టాయి. ఈ క్రమంలో సభ పలుమార్లు వాయిదా పడింది. పేపర్ లీక్ జరిగినట్టు ప్రభుత్వం అంగీకరిస్తే వెంటనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు. రూల్ 267 కింద చర్చ చేపట్టాలని కోరుతుంటే ప్రభుత్వం అంగీకరించట్లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కేంద్రం అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాతే తాము ఏ చర్చకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. నీట్‌పై చర్చ నుంచి తప్పించుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆరోపించారు. చర్చ ముందు షరతులు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ఈ అంశంపై తన వాదన వినిపించే హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని అన్నారు.




**సమయం ప్రతినిధి:** సీజేపీ నిరసనల సందర్భంగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. హింసలో పాల్గొన్న వారి పాస్‌పోర్ట్‌లను రద్దు చేసే అవకాశం ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి. నిరసనల సమయంలో జరిగిన ఘటనలకు సంబంధించిన ఆధారాలను పోలీసులు సేకరిస్తున్నారు. సీసీటీవీ దృశ్యాలు, వీడియోలు, ఫొటోలు, ఇతర డిజిటల్ ఆధారాల ఆధారంగా హింసలో పాల్గొన్న వారిని గుర్తించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు సమాచారం. కాగా, నీట్ పేపర్ లీక్ వ్యవహారం, విద్యావ్యవస్థలో అవకతవకలకు నిరసనగా కాక్రోచ్ జనతా పార్టీ (CJP) ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే బుధవారం అర్ధరాత్రి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనకారులు–పోలీసుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణల్ని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో కొందరు నిరసనకారులు రాళ్లు రువ్వారు. ఈ ఘటనలో ఇద్దరు అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ల(ACP)తో పాటు ఆరుగురు పోలీస్ సిబ్బంది గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే హింసాత్మక ఘటనల్లో పాల్గొన్న వారి పాస్‌పోర్ట్‌లను రద్దు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.




**ఎల్‌నినో ప్రభావంతో సరైన వర్షాలు లేక ఆందోళన చెందుతున్న రైతులకు ఎరువుల ధరలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీనికి తోడు ప్రభుత్వం ధరలు పెంచడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం సాగు చేసిన పంటలకు యూరియా, సాగు చేయాల్సిన పంటలకు డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల అవసరం ఉంది. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న వ్యాపారులు ఎమ్మార్పీ కంటే ఎడా, పెడా పెంచి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ వానాకాలం సాధారణ సాగు విస్తీర్ణం 5,90,375 ఎకరాలు ఉండగా, ఇప్పటి వరకు 2,70,199 ఎకరాల్లో పంటలు సాగు చేశారు.**

**పరిగి(వికారాబాద్), (సమయం ప్రతినిధి):** వికారాబాద్ జిల్లాలో వర్షాలు అంతంత మాత్రంగానే ఉండడంతో ఇప్పటి వరకు సగం మాత్రమే సాగు చేశారు. వర్షాలు కురిస్తే మిగతా పంటలు సాగు చేయాలని రైతులు ఎదురుచూస్తున్నారు. పశ్చిమాసియా యుద్ధ పరిస్థితులు, ఎరువుల తయారీకి అవసరమైన ముడ పదార్థాల దిగుమతి ఖర్చులు పెరగడం, సరఫరా నిలిపిపోయిందని సాకులు చెప్పి మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో పలుచోట్ల డీఏపీ, యూరియా నిల్వలు లేక రైతులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. డీఏపీ ఒక్కో బస్తాకు రూ.1,350 ఎమార్పీ ఉంటే రూ. 1,700 నుంచి రూ.2,000 వరకు విక్రయిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. యూరియా బస్తా రూ.266కు అమ్మాల్సి ఉండగా రూ.400కు విక్రయిస్తున్నారు. కాంప్లెక్స్ ఎరువులు రకాలను బట్టి రూ. 1,200 నుంచి రూ.2,000ల వరకు ధర ఉంది. రెండు రోజుల క్రితమే ప్రభుత్వ ధరలను పెంచింది. ఒక్కో బస్తాను రూ.125ల నుంచి రూ.650ల వరకు పెంచింది. కాంప్లెక్స్ ఎరువులు పెంచకముందు బస్తాకు రూ.400 నుంచి రూ.600 వరకు విక్రయిస్తున్నారు. అయితే ధరలు పెంచిన తర్వాత 20:20:0:13 రూ.3వేలకు విక్రయిస్తున్నారని రైతులు వాపోతున్నారు. జిల్లాలో 5.9లక్షల ఎకరాల్లో పంటలు సాగుచేస్తారని అంచనా. అందుకు అన్ని రకాల ఎరువులు 1,13,851 టన్నుల ఎరువుల అవసరమని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అయితే ఇప్పటి వరకు మార్కెట్‌లో 40 శాతం ఎరువులు నిల్వలు కూడా లేవని కొందరు వ్యాపారులు చెబుతున్నారు.

**యాప్ బుకింగ్‌తోనూ తిప్పలే..** రైతులకు ఎరువులు కావాలంటే ముందు యాప్‌లో నమోదు చేసుకోవాలి. అలా అయితేనే ఎరువులు దొరుకుతున్న పరిస్థితి. ఇందులోనూ రాజకీయ నేతల ప్రభావం ఉన్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు పలుకుబడి ఉన్న నేతలు చెప్పిన విధంగా నడుచుకోవడంతో అసలు రైతులు అవస్థలు పడుతున్నారు. రాజకీయ నాయకులు చెప్పిన సమయానికి యాప్‌లో నిల్వలు ఉంచి వారు బుకింగ్ చేసుకున్న తర్వాత మూసేస్తున్నారు. అప్పటికే ఆయా దుకాణాలకు కేటాయించిన ఎరువులు ఖాళీ అయిపోతున్నాయి. రైతులు బుక్ చేసుకుందానే లోపే నిమిషాల వ్యవధిలో ఖాళీ కావడంతో ఎరువుల కోసం నానా అవస్థలు పడుతున్నారు.

**ఏటేటా పెరుగుతున్న వినియోగం:** సాగులో ఎరువుల వినియోగం ఏటేటా పెరుగుతోంది. ఎరువు బస్తా లేనిదే పంటలు పండవన్న భావనలో రైతులు ఉంటున్నా రు. ఎకరాకు గతేడాది మూడు బస్తాలు వేస్తే, ఈ సారి నాలుగు బస్తాలకు పెంచుతున్నారు. వానాకాలం ప్రారంభంలో కురిసిన వానలకు రైతులు పత్తి, కంది, మొక్కజొన్నఇతర పంటలు సాగు చేశారు. తడిలేక మొలకలు ఎండిపోతున్నాయి. పంటలపై యూరియాను నీటిలో కలిపి పిచికారీ చేయాలని అధికారులే సూచిస్తున్నారు. అయితే మార్కెట్‌లో యూరియా దొరకని పరిస్థితి. కాంప్లెక్స్ ధరలు అధికంగా ఉండడంతో యూరియాపై ఎక్కువ దృష్టి సారిస్తున్నారు. ఒక్క బస్తా అవసరం ఉన్నచోట రెండు బస్తాలను వినియోగిస్తున్నారు. దీంతో యూరియా కొరత ఏర్పడుతోంది.



## కాంగ్రెస్ నేతలు ఎందుకు రాజీనామా చేయలేదు: కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, జులై 23:** దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌తోపాటు రాష్ట్రాలలో జరుగుతున్న సంఘటనలు దురదృష్టకరమని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సంఘటనలు రాజకీయ ప్రేరేపితమైనవని అభివర్ణించారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. గతంలో షాహిన్‌బాగ్‌లో ఆందోళనలు చేసిన నిరసనకారులు దీని వెనుక ఉన్నట్లు అనిపిస్తుందని అన్నారు. నీట్ పేపర్ లీక్ చేసిన వారిని అరెస్ట్ చేసి కేంద్ర ప్రభుత్వం జైలులో పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు నష్టం జరగవద్దని మరోసారి నీట్ పరీక్షను నిర్వహించామని వివరించారు. పేపర్ లీక్‌పై 2024 చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.జంతర్ మంతర్‌లో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలు పట్టుకుని కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల నేతలు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలను కూల్చాలని చూస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పేపర్లు లీక్ అయినప్పుడు కాంగ్రెస్‌లోని నేతలు ఏ రోజైన రాజీనామా చేశారా? అని ఆ పార్టీ నేతలను నిలదీశారు. యూపీఏ హయాంలో ప్రశ్న పత్రాలు లీక్ అయ్యాయనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాలని ఆ పార్టీ నేతలకు కేంద్ర మంత్రి ఈ సందర్భంగా సూచించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, జూలై 23 (సమయం):** జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించి, గత సమావేశంలో ప్రస్తావించిన అంశాలపై తీసుకున్న చర్యలను వివరించారు. జిల్లాలోని జడ్చర్ల, దేవరకద్ర, మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ డిజిటైజేషన్ వేగంగా కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 79.62 శాతం డిజిటైజేషన్ పూర్తికాగా, ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, పరిశీలన పురోగతి 86.55 శాతానికి చేరిందని వెల్లడించారు.ఎన్నికల సంఘం ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించడంతో ప్రజలకు అదనపు అవకాశం లభించిందన్నారు. ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రక్రియను వేగవంతం చేస్తున్నారని తెలిపారు. ఫీల్డ్ సిబ్బందికి ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ శాఖల సమన్వయంతో పనులు చేపడుతున్నామని చెప్పారు.పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా ప్రారంభించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారని తెలిపారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో 1,200 మందికి పైగా ఓటర్లు ఉంటే ప్రత్యామ్నాయ పోలింగ్ స్టేషన్ల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈఆర్ఓలకు సూచించినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల స్థానాలు, ఒకే ప్రాంగణంలో ఉన్న పోలింగ్ స్టేషన్ల వివరాలను నమోదు చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఓటర్ల మొబైల్ నంబర్ల నవీకరణ పూర్తయిందని, వీఐపీ ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా సేకరించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు అందని వారి ఫిర్యాదులను పరిశీలించి, ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వారికి ఫారాలు అందజేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం జాబితాలో పేరు లేని వారు ముసాయిదా ఓటరు జాబితా విడుదల అనంతరం ఫారం–6 ద్వారా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.మరణించిన ఓటర్ల వివరాలను కుటుంబ సభ్యుల ధృవీకరణతో నమోదు చేసి, సంబంధిత ఫారాల ఆధారంగా మాత్రమే తొలగింపు ప్రక్రియ చేపడుతున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. 85 సంవత్సరాలు దాటిన ఓటర్ల వివరాలను మరోసారి క్షేత్రస్థాయిలో ధృవీకరించాలని బీఎల్‌వోలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో ఎన్యూమరేషన్ ఫారం సమర్పించిన వారు మళ్లీ భౌతికంగా ఫారం ఇవ్వాల్సిన అవసరం లేదని, బీఎల్‌వోలు కేవలం క్షేత్రస్థాయిలో వివరాలను ధృవీకరిస్తారని చెప్పారు. 2వ పేజీలో...



## అణిచివేత పై పాలమూరులో మాజీ మంత్రి ఆధ్వర్యంలో నిరసన

**(సమయం ప్రతినిధి, మహబూబ్ నగర్):** ఢిల్లీలో విద్యార్థి, యువతపైన కేంద్ర ప్రభుత్వ అణిచివేతకు వ్యతిరేకంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు, యువతపై భాజపా ప్రభుత్వం అణచివేత, దాడులు చేస్తుంది . విద్యార్థులు చదివితే ఉద్యోగం వస్తుందని.. సీట్ వస్తుందనే నమ్మకం లేకుండా పోయింది . పేపర్ లీకేజిలతో పిల్లల భవిష్యత్తుపై తల్లి తండ్రుల్లో సైతం ఆందోళన చెందుతున్నారు. ఇప్పటి వరకు 150 సార్లు పేపర్లు లీక్ అయితే పటిష్ట చర్యలు తీసుకోవడం లేదు.. బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. పేపర్ లీక్ చేసిన వారికీ ఏం శిక్షలు వేయకుంటే మల్ల మల్ల లీకులు ఇస్తారు. ఢిల్లీలో విద్యార్థి, యువకులపై పోలీసులు లాఠీలతో ఇష్టం వచ్చినట్టు కొడుతున్న బీజేపీ..కాంగ్రెస్ పట్టించుకోవడం లేదు. 2వ పేజీలో...

# సంపాదకీయం

## జూలై 20: భయం బద్దలైన రోజు..

జూలై 20–భారత ప్రజాస్వామ్య చరిత్రలో గుర్తుండిపోయే రోజు. ఎందుకని? రాజనీతిశాస్త్ర విదుషీమణి వన్యా వైదేహి భార్గవ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేసిన వ్యాఖ్యలే ఆ ప్రశ్నకు సమాధానం: 'ఎంతోకాలంగా అణచివేతకు గురవుతోన్న ప్రజాస్వామిక చైతన్యం తిరిగి కొత్త మొలకలా పునరుత్థానమవడాన్ని ఈ రోజు చూశాను– ఆ సజీవ స్ఫూర్తి నన్ను నిలువునా ఆవహించిన అనుభూతి చెందాను. అవ్యక్తానుభూతి అది'. సోమవారం (జూలై 20) మంగళవారం (జూలై 21)లోకి క్రమిస్తున్న తొలి ఘడియల్లో వైదేహి వ్యాఖ్యలను నేను చదివాను. క్రితం రోజు ఢిల్లీ వీధుల్లో కనిపించిన దృశ్యాలు మనసులో మరోసారి కదలాడుతుండగా, విన్న మాటలు జ్ఞాపకాలుగా ప్రవహిస్తుండగా ఆ కన్నంత విన్నంతలో స్ఫూర్తిదాయక నూతన వెలుగులను దర్శించాను. మనం నియంతృత్వ పోకడల్లో పోటీలు పడే పరిస్థితి నుంచి ఎన్నికల ద్వారా గెలిచి సర్వం సహాధికారం చెలాయించే స్థితిలోకి జారిపోతున్న సందర్భంలో ఉన్నామనేది నా వాదన. ప్రతిపక్షం ఈ వాస్తవాన్ని గుర్తించి ఎన్నికల రాజకీయాల నుంచి ప్రతిఘటన రాజకీయాలకు మారాలని, మారితీరాలని నేను సునిశ్చితంగా విశ్వసిస్తున్నాను. జంతర్ మంతర్ వద్ద యువ భారతీయుల నిరసన. ప్రతిఘటన రాజకీయాలకు ఒక నిర్దుష్ట నిదర్శనం. ఈ నా అభిప్రాయాన్ని ఎనిమిది కారణాలతో విశదీకరిస్తాను.ఒకటి–– అంకెలు: జంతర్ మంతర్ నిరసన ర్యాలీలో ఎంతమంది పాల్గొన్నారనే విషయమై కచ్చితమైన, సబబైన అంచనా లేదు. 15 నుంచి 20 వేల మంది రావచ్చని నిర్వాహకులు భావించారు. ఆ ప్రకారం ఏర్పాట్లు చేశారు. అయితే నిరసన ప్రదర్శనలో పాల్గొన్న వారి సంఖ్య ఆ అంచనాకు మించి చాలా చాలా రెట్లు అధికంగా ఉన్నదనేది సందేహాతీతమైన వాస్తవం. లక్ష మందికి పైగా ఆ నిరసనలో పాల్గొని ఉంటారని డ్రోన్ కెమెరాలు తీసిన ఛాయాచిత్రాలు స్పష్టంగా సూచిస్తున్నాయి. తొలుత ఒక మార్చ్‌గా అనుకున్నది తరువాత నిరసన ప్రదర్శనగా పరిణమించింది. అంతేనా? ఎక్కడెక్కడి జనాలు వెల్లువెత్తి జనసంద్రంగా మారిన నిరసన అది. పార్లమెంటుకు వెళ్లే ప్రతి వీధీ, జనపథ్‌లోని ప్రతి బాటా మధ్యాహ్నానికి నిరసనకారులతో నిండిపోయింది. సందేహం లేదు, భారతదేశ 'ఆక్యుపై' ఉద్యమ సందర్భమిది.

రెండు– సహజసిద్ధమైన సమీకరణ: నిరసనకారుల సంఖ్య కంటే వారి సమీకరణ తీరు ఈ నిరసన ప్రదర్శనకు విశిష్టతను సంతరింపజేసింది. అవును, అది సహజసిద్ధమైన సమీకరణ. మన దేశంలో రాజకీయ పార్టీల ర్యాలీలకు డబ్బులు, ఇతర ప్రలోభాలతో జనాన్ని సమీకరించడం పరిపాటి. అయితే ఈ నిరసన ప్రదర్శన అలా జరగలేదు. జంతర్ మంతర్‌కు చేరిన వారందరూ తమకు తాముగా వచ్చినవారే. ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాలలో విజ్ఞప్తులకు ప్రతిస్పందించి స్వచ్ఛందంగా వచ్చినవారే. ఎవరి ప్రయాణ ఏర్పాట్లు వారే చేసుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి నడిచి వచ్చినవారు చాలామంది ఉన్నారు.మూడు–నిరసనకారుల్లో కొట్టొచ్చినట్టు కనిపించిన వైవిధ్యం: 'పూర్తిగా అసంగత వైవిధ్యం' అని నా స్నేహితుడు ఒకరు అభిప్రాయపడ్డారు. జంతర్ మంతర్ నిరసన ప్రదర్శనకు అరుణాచల్ ప్రదేశ్ నుంచి వచ్చిన ఒక వ్యక్తిని నేను కలుసుకున్నాను. అలాగే హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాల నుంచి వచ్చిన వయోజనుల బృందం ఒకటి నాకు తటస్థించింది. స్పానిష్ భాషా సాహిత్యాల విద్యార్థి ఒకరు వీల్‌చైర్‌లో వచ్చారు. డెహ్రాడూన్ నుంచి వచ్చిన బాలికల బృందం నన్ను అబ్బురపరిచింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బిహార్ రాష్ట్రాలలోని అన్ని ప్రాంతాల నుంచి డజన్ల సంఖ్యలో బాల బాలికలు, యువతీ యువకులు వచ్చారు. సంపన్న కుటుంబాల పిల్లలకు మాత్రమే అందుబాటులో ఉండే ప్రైవేట్ విశ్వవిద్యాలయాల విద్యార్థినీ విద్యార్థులు ఎంతోమంది వచ్చారు. మామూలు కళాశాలలకు చెందినవారు సైతం ఎంతోమంది వచ్చారు. సరే, ప్రతిష్ఠాత్మక సివిల్ సర్వీస్‌లకు ఎంపికయ్యేందుకు ఆరాటపడే ముఖర్జీనగర్ 'ఆకాంక్షాపరులు' సైతం చాలా పెద్ద సంఖ్యలో వచ్చినట్టు నేను గమనించాను. చెప్పితీరాల్సిన విషయమేమిటంటే ఈ ఆహూతులు అందరిలోను మహిళల శాతం అత్యధికంగా ఉండడం. ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నవారిలో అత్యధికులు ఇటువంటి నిరసనలలో తొలిసారి పాల్గొన్నవారే కావడం మరో అవిస్మరణీయమైన వాస్తవం. అన్నట్టు, వారి కుటుంబాలు చాలావరకు భారతీయ జనతా పార్టీ మద్దతుదారులేనని నేను కచ్చితంగా చెప్పగలను. అలాగే నిన్నటిదాకా ఈ కొత్త యువ నిరసనకారులు కూడా. ఇది కొట్టివేయలేని వాస్తవం. ప్రస్తుత దేశ పాలకులను తప్పక కలవరపరిచే నిజమిది.నాల్గవది– నిరసనకారుల ప్రేరణ: ప్రశ్నపత్రాల లీక్‌కు రగిలిపోయి మాత్రమే ఈ యువ భారతీయులు జంతర్ మంతర్ వద్ద ధర్నాకు రాలేదు. పెచ్చరిల్లుతోన్న నిరుద్యోగం, అవినీతిమయమైన అధికార వ్యవస్థలు, రాజకీయ పార్టీల కపటాలు వారిని ఈ నిరసనలో పాల్గొనేలా ప్రోద్బలించాయి. నీట్ పరీక్ష రద్దు, సీబీఎస్‌ఈ కుంభకోణం మూలంగా ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులు హతాశులయ్యారు. వారు మాత్రమేనా? ఆ యువత తల్లిదండ్రుల ఆవేదనను ఎలా విస్మరించగలం? మరీ ముఖ్యంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థినీ విద్యార్థుల జననీ జనకులు, తోబుట్టువుల బాధను ఉపేక్షించగలమా? విద్యాభ్యాసాన్ని పూర్తిచేసుకుని ఉద్యోగాలను వెతుక్కుంటున్నవారు, నియామకాలలో అవకతవకలకు బాధితులైనవారు ఎందరో ఆ నిరసనకారుల్లో ఉన్నారు. దేశ పాలనావ్యవస్థల్లో అవినీతి అక్రమాలకు సంభావ్య బాధితులే ఆ నిరసనకారులు. విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన విధ్యుక్త ధర్మాన్ని సక్రమంగా నిర్వహించకపోవడాన్ని వారు తీవ్రంగా గర్హించారు. అంతకంటే ముఖ్యంగా ప్రభుత్వాలు తమకు నాణ్యమైన విద్యనందించలేదని, ఉద్యోగాలు కల్పించడాన్ని పూర్తిగా అలక్ష్యం చేస్తున్నారని ఆగ్రహించిన యువతీ యువకుల సమూహమది. 1974లో బిహార్‌లో లోక్ నాయక్ జేపీ ఉద్యమం తరువాత విద్యా ఉద్యోగాలను జాతీయ అజెండాలో ప్రధానాంశాలుగా చేసిన ప్రప్రథమ యువజన ఉద్యమమిది.అయిదు–విశాల ప్రతిఘటనా స్ఫూర్తి: నిరసనకారులకు నిజమైన కథా నాయకుడు సోనమ్ వాంగ్‌చుక్. ఆయన్ని వారు అమితంగా గౌరవిస్తున్నారు. ఆరాధన స్థాయిలో ఆ గౌరవమున్నది. అయితే ఆ వీరారాధన పదిహేను సంవత్సరాల క్రితం అన్నా హజారే ఉద్యమంలో మాదిరిగా పెద్దపెట్టున లేదు. చిత్తశుద్ధి ఉన్న మౌన ఆరాధన ఇది. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ), దాని నాయకత్వాన్ని విమర్శించేందుకు సైతం ఈ యువ నిరసనకారులు వెనుకాడలేదు.ఆరు–– ప్రధాన స్రవంతి మీడియాపై అసంతృప్తి: 'విధేయ (గోదీ) మీడియా, వెనక్కి వెళ్లిపో' అని నిరసనకారులు పలుమార్లు నినదించారు. ప్రధాన స్రవంతి మీడియా కథనాల పట్ల యువత అసంతృప్తికి ఇదొక నిదర్శనం. గత నెల రోజులుగా జంతర్ మంతర్ వద్ద ధర్నాను దేశ రాజధానిలోని టీవీ చానెల్స్, వివిధ పత్రికలు సరిగ్గా పట్టించుకోనే లేదు. పైగా పరిహసించాయి. అవాంఛనీయమైనవిగా చిత్రించాయి. అయితే ప్రభుత్వ మద్దతుదారుల కథనాలు పూర్తిగా వమ్మయ్యాయి. పాలకుల అంచనాలు తలకిందులయ్యాయి.ఏడు–బీటలువారిన భయ సంకోచాలు: రాజ్యవ్యవస్థ పట్ల యువ భారతీయులలో భయ విహ్వలత తొలగిపోయిందని జూలై 20 నిరూపించింది. 2011లో రామ్‌లీలా మైదానంలో అవినీతి నిర్మూలనా ఉద్యమ సందర్భంలో ఉద్యమకారులపై నిఘా లేదు; అంతకంటే ముఖ్యంగా వారి వివరాలు పోలీసు రికార్డుల్లో నమోదు చేయడమనేది జరగలేదు. అయితే ఇప్పుడు మారిన పరిస్థితుల్లో తాము అటువంటి సమస్యలకు లోనవచ్చనే వాస్తవం నేటి యువతకు బాగా తెలుసు. ఆ కారణంగానే వారిలో చాలామంది మొదటి రెండు వారాల పాటు జంతర్ మంతర్ ధర్నాకు రాలేదు. అయితే సోమవారం నాడు వారిలో ఆ భయ సంకోచాలు అన్నీ తొలగిపోయాయి. నిరసనకు అనేకానేకమంది వస్తారని వారు ముందుగానే అర్థం చేసుకున్నారు. వారిలో భవిష్యత్తు పట్ల నెలకొన్న నైరాశ్యమే ఒక విధంగా వారిని తెగించేలా చేసిందేమో? ఒక అస్ఫుటమైన ఆశాభావం కూడా నిరసనలో పాల్గొనేందుకు వారిని ప్రేరేపించి ఉంటుంది. ఝుంఝుంలా వచ్చారు. తమ అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి వారేమాత్రం సంకోచించలేదు.

## కష్టకాలంలో ఉన్న వారిని ఆదుకుంటాం : మాజీమంత్రి



**(సమయం ప్రతినిధి మహబూబ్ నగర్):** మహబూబ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో SIR మీద నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతు రాజకీయం చేయడానికి రాలేదు నేను.. మహబూబ్ నగర్ అభివృద్ధి చేయాలని వచ్చానని యువతకు ఉపాధి.. అస్పత్రుల అభివృద్ధి.. అన్ని రంగాల్లో మహబూబ్ నగర్ అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉందన్నారు.పార్టీ అధికారంలోకి వస్తే కష్ట కాలంలో అండగా ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తామని వలసలు వెళ్లిన వారు వచ్చి ఎన్యూమరేషన్ పత్రాలు ఇచ్చే విధంగా చూడండి. విదేశాల్లో ఉన్న వారు ఆన్లైన్ కూడా చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు.త్వరలో కెసిఆర్ బస్సు యాత్ర.. కేటీఆర్ పాదయాత్ర ఉంటుందన్నారు. కర్ణాటక.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పైన ఉన్న ప్రాజెక్ట్ ల ఎత్తు పెంచుతున్నారు.. కింద మనకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదన్నారు.ఇప్పటికే కర్ణాటక వెళ్లి అక్రమ ప్రాజెక్ట్ ల నిర్మాణం పరిశీలన చేసి.. వాటిని ఆపాలని కోరాము. భవిష్యత్ లో అన్ని అక్రమ ప్రాజెక్ట్ లపై పోరాటం చేస్తాం. అక్రమ ప్రాజెక్ట్ లు నిలిపి వేసేవరకు పోరాటం కొనసాగుతుందని గతంలో రైతులకు 24 గంటల ఫ్రీ కరెంట్ ఇస్తే బీజేపీ ఇప్పుడు మీటర్లు పెట్టాలని చూస్తుంది.. కాంగ్రెస్ ఇప్పటికే కరెంట్ బంద్ చేసింది. ఎప్పుడు కరెంటు వస్తుందో.. పోతుందో రైతులకు తెలువడం లేదని ఆరోపించారు.రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ప్రజలతో పాటు కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని అధికారంలోకి వచ్చిన తరువాత నిలిచిన అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం.. పెండింగ్ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు.అధికార పార్టీ బెదిరింపులకు ఎవరు భయపడవద్దు..స్థానిక సమస్యలపై పోరాటం చేయాలని క్షేత్ర స్థాయిలో పార్టీ పటిష్టతకు అందరూ పని చేయాలి.. గతంలో జరిగిన పొరపాట్లు సరి చేసుకొని ముందుకు వెళ్ళాలణి సూచించారు. రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాల్యా నాయక్, రాష్ట్ర నేత అభిలాష్ రావు లు ఎఐతీ ప్రాధాన్యత వివరించారు. దీశ్రీఖ లు నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. అర్హులైన ఓటర్లను తొలగించకుండా చూడాలని కోరారు. సమయం ఉంది కదా అని చాలా మంది ఫార్మ్లు ఇండ్లలో పెట్టుకున్నారు..వాటిని ఎశ్రీశీ లకు అందించించే విధంగా ఎశ్రీఖ లు కృషి చేయాలన్నారు. గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, పట్టణ అధ్యక్షులు శివరాజ్, మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, హన్వాడ మండల అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఆంజనేయులు, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## వర్షపు నీటి సంరక్షణతో భూగర్భ జలాలను కాపాడుకుందాం

**జడ్చర్ల (సమయం ప్రతినిధి):** జడ్చర్ల మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం ఉదయ్ మెమోరియల్ హైస్కూల్‌లో వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, భూగర్భ జలాల పరిరక్షణపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ ఎం. గిరీష్ హాజరై మాట్లాడుతూ, వర్షపు నీటిని వృథా కాకుండా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి భూగర్భ జలాలను పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు తాగునీటి సమస్యను తగ్గించవచ్చని, విద్యార్థులు తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ ఈ అంశంపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం మున్సిపల్ ఈఈ అశోక్, వార్డు ఆఫీసర్ కృష్ణయ్య, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ వర్షపు నీటి సంరక్షణ వల్ల కలిగే ప్రయోజనాలు, ఇంకుడు గుంతల నిర్మాణ విధానం, భూగర్భ జలాల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి వీణ శివకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని సంరక్షించడం ద్వారా



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని అధికారులు పిలుపునిచ్చారు.

## రాష్ట్రాలను నమ్మండి.. నీట్‌ను రద్దు చేయండి: స్టాలిన్

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసనలపై తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ స్పందించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులకు తన పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్టు పెట్టారు. నీట్ పరీక్షను నిలిపివేయడమే విద్యార్థుల సమస్యలకు ఏకైక పరిష్కారమని పేర్కొన్నారు. 'రాష్ట్రాలను నమ్మండి.. నీట్‌ను రద్దు చేయండి' అని డిమాండ్ చేశారు.

ఈ వ్యవస్థ పూర్తిగా విఫలం..

నీట్ ప్రవేశపెట్టిన మూడు ప్రధాన లక్ష్యాల్లోనూ ఈ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని స్టాలిన్ ఆరోపించారు. విద్యలో సమాన అవకాశాలు కల్పించడం, పారదర్శకత పెంచడం, నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం వంటి లక్ష్యాలు సాధించడంలో నీట్ విఫలమైందని విమర్శించారు. పాఠశాల విద్యా వ్యవస్థను బలహీనపరిచి, కోచింగ్ సెంటర్ల ఆధిపత్యాన్ని పెంచే పరిస్థితిని నీట్ తీసుకువచ్చిందని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలి..

విద్యార్థుల ఆవేదన, ఆందోళనలు కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని స్టాలిన్ వ్యాఖ్యానించారు. విద్యార్థుల భవిష్యత్తు, సామాజిక న్యాయం, రాష్ట్రాల హక్కులను దృష్టిలో ఉంచుకుని కేంద్రం తన వైఖరిని పున:సమీక్షించాల్సిన అవసరం ఉందని సూచించారు. సామాజిక న్యాయాన్ని పరిరక్షించాలంటే నీట్ రద్దు అత్యవసరమని స్పష్టం చేశారు. గ్రామీణ, పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నీట్ అన్యాయం చేస్తోందని అభిప్రాయపడ్డారు. అనే నినాదంతో విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్టాలిన్ స్పష్టం చేశారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మొదటి పేజీ తరువాయి

డూప్లికేట్ నమోదులను గుర్తించే సౌకర్యాన్ని బీఎల్‌వో లాగిన్‌లలో అందుబాటులోకి తీసుకువచ్చామని, పూర్తిస్థాయి విచారణ అనంతరమే తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల పేర్ల తొలగింపు, పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ, ఒకే ఇంటి నంబర్‌పై అధిక సంఖ్యలో దరఖాస్తులు, డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, అనుమానాస్పద నమోదుల పరిష్కారం, కుటుంబ సభ్యులను ఒకే పోలింగ్ స్టేషన్‌లో కొనసాగించే విధానం, ఆగస్టు 3 తర్వాత చేపట్టే ప్రక్రియపై పలు సందేహాలను వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్, ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్ల పేర్లను నేరుగా తొలగించబోమని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి విచారణ అనంతరం మాత్రమే మరణించిన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన, గుర్తించలేని ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశం ఎన్నికల జాబితాను ప్రక్షాళన చేయడమేనని, ఆగస్టు 3తో ప్రస్తుత ప్రక్రియ ముగిసిన అనంతరం ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని, ఆ తర్వాత ప్రజలు, రాజకీయ పార్టీలు అభ్యంతరాలు, దరఖాస్తులు సమర్పించవచ్చని వివరించారు. అనుమానాస్పద నమోదులు, అసాధారణ దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి ఆధారాలను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు తమ బీఎల్‌ఏలకు సూచనలు చేసి, క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా విజ్ఞప్తి చేశారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, ఎన్నికల డీటీ జాఫర్, మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ ఘన్సీరామ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అణిచివేత పై పాలమూరులో మాజీ మంత్రి ఆధ్వర్యంలో నిరసన

మొదటి పేజీ తరువాయి

కాక్రోచ్ పార్టీ ఆందోళనలో విద్యార్థులు..యువత కదిలి రావడంతో రాహుల్ గాంధీ హడావుడిగా మద్దతు తెలుపుతూ నిరసన వ్యక్తం చేసారు. నీట్ పరీక్షాల నిర్వహణ బాధ్యతలు రాష్టాలకు ఇవ్వండి.. అక్రమాలు జరుగుతున్నాయి..లీకులు ఐతున్నాయి.. వాటిని అరికట్టాలంటే రాష్టాలకు అధికారం ఇవ్వండి ఫీజు రియంబర్స్ మెంట్ పథకం మూసి వేయడంతో పేద విద్యార్థులు ఆందోళనలో ఉన్నారు. కే టీ ఆర్ కూడా పుట్టిన రోజు వేడుకలకు దూరంగా ఉంది విద్యార్థులు..యువతకు మద్దతుగా నిరసన వ్యక్తం చేయనున్నారు.కేంద్ర మంత్రి దర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు.. పేపర్ లీక్ చేసే వారికీ కఠిన శిక్షలు పడే వరకు పోరాటం చేస్తాం.. విద్యార్థుల్లో ఒక భరోసా నింపుతాము. ఢిల్లీ ఆందోళన సమయంలో విద్యార్థులు..యువతపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి. రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాల్యా నాయక్, రాష్ట్ర నాయకులు అభిలాష్ రావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, పట్టణ అధ్యక్షులు శివరాజ్, మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, హన్వాడ మండల అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఆంజనేయులు, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీ ఆర్ పాటిల్ తో భేటీ అయిన టీ బీజేపీ ఎంపీల బృందం



ఢిల్లీ : కేంద్ర మంత్ర సీ ఆర్ పాటిల్ నివాసంలో జరిగిన సమావేశానికి బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ హాజరయ్యారు. సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , ఎంపీలు ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి , రఘునందన్ , ధర్మపురి అరవింద్ , గోడెం నగేశ్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు , తదితరులు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టులు, కాళేశ్వరం, తదితర అంశాల పై చర్చించారు.

## అవినీతి అనకొండే...

హైదరాబాద్ :హైదరాబాద్‌లో ట్రాన్స్‌కో డీఈ ముత్యం వెంకటరమణపై ఏసీబీ దాడులు నిర్వహించి ఆదాయానికి మించిన ఆస్తులను భారీగా గుర్తించింది. 9 ప్రాంతాల్లో జరిగిన సోదాల్లో కిలోల కొద్దీ బంగారం.. భారీగా డబ్బు, విలువైన ఆస్తులు, కార్లు, కమర్షియల్ భవనాలు, అపార్ట్‌మెంట్లకు సంబంధించిన పత్రాలు బయటపడ్డాయి. గతంలో లంచం కేసులోనూ అరెస్టైన వెంకటరమణను ఈసారి అక్రమాస్తుల కేసులో అరెస్ట్ చేశారు. ఈ సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాల ఆధారంగా ఏసీబీ అధికారులు మరింత లోతుగా విచారణ కొనసాగిస్తున్నారు.తెలంగాణలో అవినీతి అధికారులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. దీంతో లంచాలు తీసుకుని అక్రమాస్తులు కూడబెట్టిన అధికారులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ట్రాన్స్‌కో డిప్యూటీ ఇంజనీర్ (డీఈ) ముత్యం వెంకటరమణ.. ఏసీబీ అధికారులకు చిక్కారు. భారీగా అక్రమాస్తులు గుర్తించడంతో.. ఆయనను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని నివాసంతో పాటు ఆయనకు సంబంధించిన మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. దాదాపు 12 గంటల పాటు సాగిన ఈ తనిఖీల్లో భారీ ఎత్తున అక్రమాస్తులు వెలుగులోకి రావడంతో వెంకటరమణను అధికారులు అరెస్ట్ చేశారు.ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ముత్యం వెంకటరమణ ఆదాయానికి మించి రూ.27.65 కోట్ల విలువైన ఆస్తులు కూడబెట్టినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఈ విలువ లెక్కించగా.. బహిరంగ మార్కెట్‌లో ఆస్తుల విలువ రూ. వందల కోట్లలో ఉండే అవకాశముందని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు.ఈ ఏసీబీ అధికారుల సోదాల్లో 2 కిలోలకు పైగా బంగారు ఆభరణాలతోపాటు.. రూ.52 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు.. వజ్రాభరణాలు, విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు, విదేశీ మద్యం సీసాలు సీజ్ చేశారు. కియా, మహీంద్రా, బలెనో కంపెనీలకు చెందిన 3 కార్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.అంతేకాకుండా శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి ప్రాంతాల్లో నివాస ఫ్లాట్లు, కమర్షియల్ భవనాలు, గుట్టల బేగంపేట్‌లో జీ+5 భవనం, మూసాపేట్‌లో రూ.20 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న 10 అపార్ట్‌మెంట్లతో పాటు ముత్యం వెంకటరమణ భార్య స్వప్న పేరుతో నిర్మాణ రంగంలో భారీ పెట్టుబడులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు.ప్రస్తుతం రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (రెడ్కో)లో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న ముత్యం వెంకటరమణ.





# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఐప్రభుత్వ ఆసుపత్రికి మౌలిక సదుపాయల కొరకు 50 లక్షలు మంజూరు
ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం.
మరమ్మత్తుల పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించిన కలెక్టర్.
జిల్లా జనరల్ హాస్పిటల్ ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్.
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ డాక్టర్లను ఆదేశించారు






**సమయం ప్రతినిధి, జోగులాంబ గద్వాల జిల్లా :** గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఐసీయూ, ఇతర వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. రోగుల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని వారికి అందుతున్న వైద్య సేవలపై వాకబు చేశారు. గద్వాల ఆసుపత్రికి మంజూరైన వివిధ వైద్య, ఇతర సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్న వాటిని పూర్తిస్థాయిలో భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చి నిబంధనల ప్రకారం ముందుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను పరిశీలించగా పొదలు పెరగడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వినియోగించని పాత మంచాలు, ఇతర వైద్య సామాగ్రిని ఎక్కడపడితే అక్కడ పడేయడం సరికాదని ఇలాంటి స్క్రాప్ ను వేలంపాట నిర్వహించి విక్రయించాలన్నారు. ఎగ్జామినేషన్ ట్రీట్మెంట్ విభాగంలో మానిటర్ యంత్రం పనిచేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.ఆసుపత్రి కి అవసరమైన నిత్య అవసరాల పరికరాలు, మందులకు కావాల్సిన ప్రాతిపదానాలను అందజేస్తే వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఆపరేషన్ థియేటర్లో చేయాల్సిన వివిధ పనులపై తగు సూచనలు చేశారు. ఆసుపత్రిలో పలు మరమ్మత్తులు,విద్యుత్, ఇతర పనులకై రూ.50 లక్షల నిధులను కేటాయించినప్పటికీ సకాలంలో పనులు ప్రారంభించకపోవడంపై సంబంధిత అధికారులపై మండిపడ్డారు.అవసరమైన విద్యుత్, రూఫ్ లైకేజీలు, కిటికులు తలుపులు, వెహికల్ పార్కింగ్ షెడ్ పనులును వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి పైన అంతస్తులో ఉన్న 50 మంచాల జనరల్ వార్డుకు వెళ్లేందుకు ఉన్న ర్యాంపుకు పైకప్పును యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలనీ గుత్తేదారును ఆదేశించారు.రోగుల సహాయకులు వేచి ఉండేందుకు ఆసుపత్రి ఆవరణలో షెడ్ నిర్మాణం చేపట్టాలన్నారు. వివిధ పనులకై ఇదివరకు కేటాయించిన నిధులు సరిపోకుంటే అదనపు నిధులను మంజూరు చేస్తామని, ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలు లేకుండా రోగులకు పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి పర్యవేక్షకుల చాంబర్ లో కలెక్టర్ వైద్యాధికారులతో సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్యులు, ఇతర సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్లు, వివిధ రికార్డులను తనిఖీ చేశారు. చాలా రోజులుగా విధులకు హాజరుకాని వైద్యులను సరెండర్ చేయాలన్నారు. ఏజెన్సీ ద్వారా అవుట్సోర్సింగ్ విధానంలో సెక్యూరిటీ, శానిటేషన్ కోసం పెద్ద ఎత్తున సిబ్బందిని నియమించారని, వారి సేవలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పర్యవేక్షకురాలు ఝాన్సీ లక్ష్మికి సూచించారు. నిబంధనల ప్రకారం అదనపు సిబ్బందిని నియమించాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. అలాగే ఆసుపత్రి ఆవరణలో దివ్యాంగుల సదరం శిబిరం నిర్వహణకు నూతనంగా నిర్మించిన భవనాన్ని, రేడియోలజీ, మైత్రి ట్రాన్స్ క్లినిక్, తదితర విభాగాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆసుపత్రి సమీపంలో నిరుపయోగంగా ఉన్న వివిధ వైద్య సిబ్బంది క్వార్టర్స్ ను సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. ఆసుపత్రికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండకుండా వైద్యాధికారులు విద్యుత్ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, పంచాయతీరాజ్ శాఖ ఈఈ ప్రభాకర్, వైద్యశాఖ ఏఈ రహీం, వైద్యాధికారులు, తదితరులున్నారు.

## 26న "పసరంటిన కొడవలి" కవిత్వం ఆవిష్కరణ సభ

**నాగర్ కర్నూల్ సమయం ప్రతినిధి (జూలై 23):** నెలపొడుపు సాహిత్య సంస్కృతిక ఆధ్వర్యంలో ఈనెల 26న ఆదివారం వనపట్ల సుబ్బయ్య రచించిన "పసరంటిన కొడవలి"అమ్మ జీవితం కవిత్వం పుస్తకావిష్కరణ సభ జరుగుతుందని నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ప్రధాన కార్యదర్శి వహీద్ ఖాన్ , కల్వకోల్ మద్దిలేటి,ఎదిరెపల్లి కాశన్న లు తెలిపారు. ఆదివారం ఉదయం పదిగంటలకు తిరుమల ఫంక్షన్ హాల్ నల్లవెల్లి రోడ్డులో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి ,ప్రధాన వక్తగా ఆచార్య కోయీ కోటేశ్వరరావు , విశిష్ట అతిథులుగా కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి చింతలపల్లి భాస్కర్ రావు కవులు నాగవరం బాల్ రాం,తగుళ్ల గోపాల్, తదితర కవులుహాజరవుతున్నారని తెలిపారు. కవులు కళాకారులు రచయితలు సాహిత్య అభిమానులు హజరై విజయవంతం చేయగలరని కోరారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక వైఖరిని నిరసిస్తూ నేరేడుగోమ్ము మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**దేవరకొండ: నేరేడుగొమ్ము: జూలై 23 (సమయం ప్రతినిధి) :** కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఈరోజు నేరేడుగోమ్ము మండలంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు, యువత, మహిళలు, కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తూ ప్రజలపై భారాలు మోపే విధానాలను అనుసరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని, ప్రజల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజాహిత నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతి నిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు.

## ఫస్ట్...లాస్ట్... తెలంగాణనే

హైదరాబాద్ : కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (ఖఉఎ) 2.0 నివేదికలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మిశ్రమ ఫలితాలను సాధించింది. ఓవరాల్ నేషనల్ ర్యాంకింగ్స్‌లో తెలంగాణ గణనీయమైన పురోగతిని సాధించి, గతంలో ఉన్న స్థానం నుంచి ఏకంగా 18వ స్థానానికి చేరింది. మొత్తం 1000 పాయింట్లకు గాను 599.7 స్కోరు సాధించి ప్రచేష్ట-3 బ్యాండ్‌లో నిలిచింది. స్కూళ్లకు విద్యార్థుల రాక , అడ్మిషన్ల ప్రక్రియలో సాధించిన ప్రగతి వల్లనే రాష్ట్రం ఓవరాల్ ర్యాంకింగ్‌లో పైకి ఎగబాకినట్లు ఈ నివేదిక స్పష్టం చేస్తోంది.అయితే ర్యాంక్ మెరుగైనప్పటికీ అసలైన చదువుల నాణ్యతలో మాత్రం తెలంగాణ ఘోరంగా విఫలమైంది. విద్యార్థుల సామర్థ్యం, అధ్యయన ఫలితాలు.. అంటే లెర్నింగ్ ఔట్ కమ్ విభాగంలో రాష్ట్రం అత్యంత పేలవ ప్రదర్శన కనబరిచింది. ఈ విభాగానికి కేటాయించిన 240 మార్కులకు గాను తెలంగాణ కేవలం 69 మార్కులు (28.8%) మాత్రమే సాధించి, జాతీయ స్థాయిలో 26వ స్థానంలో నిలిచింది.

# మత్స్యకారుల అభ్యున్నతికి మరో ముందడుగు





నూతన చేపల విక్రయ కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ సమయం ప్రతినిధి( జులై 23):** నాగర్‌కర్నూల్ నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక ఘట్టంగా బిజినపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మత్స్యకారుల చేపల విక్రయ కేంద్రాన్ని గౌరవ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, మత్స్యకారుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం, వినియోగదారులకు పరిశుభ్రమైన, నాణ్యమైన చేపలను అందుబాటులో ఉంచడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో మత్స్య రంగం కీలక పాత్ర పోషిస్తోందని, మత్స్య కారుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా మత్స్యకారులకు మెరుగైన మౌలిక వసతులు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించబడుతున్నాయని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మత్స్యశాఖ అధికారులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్వరాజ్యం నా జన్మ సిద్ధ హక్కు -సాధించుకొని తీరుతాను




**నాగర్ కర్నూల్ సమయం ప్రతినిధి( జులై 23):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో నేడు బాలగంగాధర్ తిలక్ 170 జయంతి సందర్భంగా ఏబీవీపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు మాట్లాడుతూ....స్వరాజ్యం నా జన్మహక్కు - దానిని సాధించుకొని తీరుతాను అనే మహోన్నత నినాదంతో భారత స్వాతంత్ర్యోద్యమానికి నూతన ఊపునిచ్చిన మహనీయుడు, లోకమాన్య బాల గంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాము.దేశభక్తి, స్వదేశీ భావన, జాతీయ విద్య, ప్రజల్లో చైతన్యం కలిగించడంలో తిలక్ గారి సేవలు చిరస్మరణీయమైనవి. భారతీయులలో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించి, యువతకు దేశసేవే పరమావధి అని బోధించిన గొప్ప జాతీయవాది ఆయన.నేటి యువత బాల గంగాధర్ తిలక్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధి, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యతల పట్ల అంకితభావంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిస్తున్నాము. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రసాద్, నగర సంయుక్త కార్యదర్శి శివ, భరత్, మార్కండేయ మహిళా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖాళీగా కనిపిస్తున్న జలాశయాలు

హైదరాబాద్ : ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు పూర్తయ్యాయి. కానీ, ప్రధాన నదులపై ఉన్న జలాశయాలకు ఇప్పటివరకు నీటి ప్రవాహం రాలేదు. శ్రీశైలం జలాశయానికి కేవలం 5.9 టీఎంసీల నీరు మాత్రమే చేరింది, అది కూడా స్థానిక వర్షాల వల్ల. సాధారణంగా జూన్‌లో నీటి ప్రవాహం తక్కువగా ఉన్నప్పటికీ, జులైలో కనీసం 200 టీఎంసీల వరద వచ్చే అవకాశం ఉంటుంది. కానీ ఈసారి పరిస్థితులు మారాయి. గత 25 సంవత్సరాలలో, ఖరీఫ్‌లో జూన్ మరియు జులైలో శ్రీశైలానికి 10 టీఎంసీల కంటే తక్కువ నీటి ప్రవాహం వచ్చిన సంవత్సరాలు 6 ఉన్నాయి. ఈ ఏడాది కూడా అలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి, ఇది రైతులకు తీవ్ర ఆందోళన కలిగిస్తుంది.కర్ణాటకలోని ఆల్మట్టిలో ప్రస్తుతం 47 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది, కానీ ఆల్మట్టికి నిండటానికి ఇంకా 28 టీఎంసీల నీరు అవసరం. నారాయణపూర్‌కు 12 టీఎంసీల నీరు కావాలి. జులైలో ఆల్మట్టిలో పూర్తి స్థాయి నీటి నిల్వ జరగకూడదు. అయితే, ఎల్‌నినో ప్రభావం వల్ల వచ్చిన నీటిని నిల్వ చేస్తున్నారు, దీనిని హైడ్రో ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి కోసం మరియు కాలువల కింద సాగుకు ఉపయోగిస్తున్నారు. ఈ నెలలో జూరాలకు నీటిని విడుదల చేయడం కష్టమవుతుంది, ఎందుకంటే ప్రవాహం పెరగకపోతే, నాగార్జునసాగర్ మరియు శ్రీశైలం జలాశయాలపై ప్రభావం ఉంటుంది.గోదావరి నదిలో కూడా పరిస్థితి అంతే.

## ప్రభుత్వ విప్ కు శుభాకాంక్షలు తెలియజేసిన అదనపు కలెక్టర్లు





**(సమయం ప్రతినిధి మహబూబ్‌నగర్) :** ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి లి మంత్రి హోదా లభించిన సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు హరిప్రియ, మధుసూదన్ నాయక్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గారిని మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడంలో అంకితభావంతో పనిచేస్తున్న యెన్నం శ్రీనివాస్ రెడ్డి కిలి మంత్రి హోదా లభించడం మహబూబ్‌నగర్ జిల్లాకు గ ర్వకారణమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో జిల్లా అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నవీన్ , ఇతర అధికారులు పాల్గొని ఎమ్మెల్యే కి అభినందనలు తెలిపారు.

# సైబర్ మోసాల నియంత్రణకు సాంకేతికతతో పాటు ప్రజల్లో అవగాహనే కీలకం : డీజీపీ



**కొత్త తరహా ఆన్‌లైన్ మోసాలపై పోలీసు అధికారులకు కీలక ఆదేశాలు**
**ప్రజల్లో సైబర్ భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశం**
**రాష్ట్రంలోని సైబర్ నేరాల పరిస్థితిపై డీజీపీ సమగ్ర సమీక్ష**
**జిల్లాలో నమోదైన సైబర్ కేసుల వివరాలను డీజీపీకి వివరించిన జిల్లా ఎస్పీ**

**వనపర్తి :** రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టేందుకు ప్రతి పోలీసు అధికారి అత్యంత అప్రమత్తంగా పనిచేయాలని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నేరస్థులను వేగంగా గుర్తించి చట్టం ముందు నిలబెట్టడంతో పాటు, ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సైబర్ మోసాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. గురువారం రోజు డిజిపీ కార్యాలయంనుండి రాష్ట్రంలోని పోలీసు కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, క్షేత్రస్థాయి పోలీసు అధికారులతో రాష్ట్ర డీజీపీ లిసీవీ, ఆనంద్, సైబర్ నేరాల గురించి దృశ్య సమీక్షా సమావేశాన్ని నిర్వహిం చి పలు కీలక అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి రాష్ట్రంలో ఎలాంటి తరహా సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయో వాటికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు సైబర్ నేరాల నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు కార్యాలయం నుండి వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి లిసునిత రెడ్డి, జిల్లా పోలీసు అధికారులతో పాల్గొని జిల్లాలో నమోదైన సైబర్ నేరాల గురించి డిజిపికి వివరించారుఈ సందర్భంగా డిజిపీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సైబర్ నేరాలు రోజురోజుకూ కొత్త రూపాలు దాలుస్తున్న నేపథ్యంలో ప్రతి పోలీసు అధికారి అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు పెట్టుబడుల పేరుతో మోసాలు, డిజిటల్ అరెస్ట్, ట్రేడింగ్ యాప్‌లు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, ఆన్‌లైన్ లోన్ యాప్‌లు, సోషల్ మీడియా, ఫేక్ వెబ్‌సైట్లు, క్యూఆర్ కోడ్‌లు, ఓటీపీలు, యూపీఐ, క్రెడిట్ కార్డు మోసాలు వంటి సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. సైబర్ నేరం జరిగిన వెంటనే బాధితులు ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్ లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (చీజత్రా) ద్వారా ఫిర్యాదు చేస్తే, మోసపోయిన నగదును వెంటనే ట్రాక్ చేసి సంబంధిత బ్యాంకు ఖాతాల్లో ఫ్రీజ్ చేసే ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి నిమిషం విలువైనదని, వెంటనే స్పందిస్తే బాధితుల డబ్బును కాపాడే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఫ్రీజ్ చేసిన మొత్తాన్ని దర్యాప్తు పూర్తయ్యాక చట్టపరమైన ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేసి, కోర్టుల అనుమతితో బాధితుల బ్యాంకు ఖాతాలకు త్వరితగతిన విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించారు. మోసపోయిన ప్రతి రూపాయి బాధితులకు తిరిగి అందించేందుకు దర్యాప్తు అధికారులు, సైబర్ క్రైమ్ పోలీసులు, బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ సంస్థలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో నమోదయ్యే ప్రతి సైబర్ కేసును అత్యంత ప్రాధాన్యతతో దర్యాప్తు చేసి, నేరస్థుల బ్యాంకు ఖాతాలు, మొబైల్ నంబర్లు, డిజిటల్ లావాదేవీలు, ఐపీ అడ్రస్‌లు, సాంకేతిక ఆధారాలను విశ్లేషించి నిందితులను గుర్తించి చట్టం ముందు నిలబెట్టాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, బాధితులకు న్యాయం అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు, పాస్‌వర్డులు, బ్యాంకు వివరాలు, యూపీఐ పిన్‌లు తెలియజేయవద్దని, అనుమానాస్పద లింకులు, యాప్‌లు, పెట్టుబడి ఆఫర్లు, డిజిటల్ అరెస్ట్ పేరుతో వచ్చే కాల్స్‌ను నమ్మవద్దని డీజీపీ హెచ్చరించారు. "సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీసుల కృషితో పాటు ప్రజల అప్రమత్తత కూడా అత్యంత కీలకం. అప్రమత్తతే సైబర్ మోసాలకు శాశ్వత పరిష్కారం" అని డీజీపీ తెలిపారు. ఈ దృశ్య సమీక్ష సమావేశంలో వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ,బాలాజీ నాయక్, సైబర్ క్రైమ్ సీఐ, శ్రీను నాయక్, సైబర్ క్రైమ్ ఎస్సై, రవి ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు, మంజునాథ రెడ్డి, నరేష్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, ఐటి కోర్ సిబ్బంది, గోవిందు, రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు జర్నలిస్టు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి ఘన సన్మానం



**మహబూబ్ నగర్ :** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి మంత్రి హోదా వచ్చిన సందర్భంగా మహబూబ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలమూరు జర్నలిస్టు సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ స్పందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండే నాయకుడిగా ఆయన సేవలను కొనియాడారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే మరింత సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజానికి అద్దంలాంటి వారు అని, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంలో వారి పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి అభ్యున్నతికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వాకిట అశోక్, కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కోశాధికారి రఘు, సభ్యులు రమాకాంత్ రెడ్డి, తిరుపతయ్య, గోపాల్, కేశవులు , పసుపుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యెన్నం ని ఘనంగా సన్మానించిన వైద్యులు



**(సమయం ప్రతినిధి మహబూబ్ నగర్) :** మహబూబ్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి మంత్రి హోదా లభించిన సందర్భంగా నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యులు ఎమ్మెల్యే కి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందిస్తూ, ప్రజల ఆరోగ్యానికి మరింత ప్రాధాన్యత ఇచ్చి సేవలు కొనసాగించాలని కోరారు. అలాగే ఎమ్మెల్యే ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వైద్యుల సహకారంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ చైతన్య రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.


## మేకల సొంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు యూనిఫామ్‌లు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ జయ రాముడు



**సమయం ప్రతినిధి, జోగులాంబ గద్వాల జిల్లా:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని మేకల సోంపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్న పిల్లలకు ప్రభుత్వం అందించిన ఉచిత యూనిఫామ్‌లు (దుస్తుల) పంపిణీ చేసిన గ్రామ గ్రామ సర్పంచ్ జయ రాముడు గ్రామ సర్పంచ్ జయరాముడు గారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు మీ చిన్నారులను అంగన్వాడి సెంటర్కు పంపించాలి అంగన్వాడీ సెంటర్లో ఇచ్చే పౌష్టికాహారని మహిళలందరూ తీసుకోవాలని గ్రామ సర్పంచ్ మాట్లాడారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వాడు నెంబర్స్ , అంగనవాడి టీచర్ సుజాత, స్వప్న అంగన్వాడి ఆయలు పిల్లల తల్లిదండ్రులు బెన్ఫిషర్స్ గ్రామ GPO రంగన్న, అగ్రికల్చర్ AEO సోనీ గ్రామపంచాయతీ సెక్రెటరీ గారు ప్రజలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించిన కుమ్మరి సంఘం నాయకులు



**మహబూబ్ నగర్ :** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి మంత్రి హోదా లభించిన సందర్భంగా కుమ్మరి సంఘం నాయకులు ఎమ్మెల్యేని మహబూబ్ నగర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఎమ్మెల్యేకి పుష్పగుచ్చం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. మంత్రి హోదా లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం లో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఎమ్మెల్యే సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘానికి చెందిన నాగప్ప, కేబుగ్గన కే రవి శేఖర్, కే మాసయ్య, కే చంద్రశేఖర్, కే రాఘవేందర్, కే అచ్చన్న, కే నర్సింలు, డీలర్ రాజు, కే వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


## పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి ఘన సన్మానం



**మహబూబ్ నగర్ :** ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుద్దేటి శివప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి సేవలందిస్తున్న నాయకుడిగా ఆయన సేవలను కొనియాడారు. అలాగే ఎమ్మెల్యే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్న తీరు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించి రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మంతు, పొట్ర శ్రీనివాస్, బెజ్జుగం రాఘవేందర్, కలకొండ రాఘవేందర్, ఎదిర ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే






(సమయం ప్రతినిధి మహబూబ్ నగర్) : పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన 75 మంది లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ?5 లక్షల నుంచి ?10 లక్షల వరకు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా పేదల సంక్షేమమే పరమావధిగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అందులో ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేసి, రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అలాగే రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ జీవిత భీమా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నడుస్తున్న ప్రజా ప్రభుత్వం పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, హన్వాడ మండల అధ్యక్షులు వి మహేందర్, కార్యనిర్వాహక అధ్యక్షులు చెన్నయ్య, నాయకులు మల్లు అనిల్ రెడ్డి, ఫయాజ్, సుధాకర్ రెడ్డి, ఆజ్మత్ అలి, కృష్ణయ్య యాదవ్, కే. తిరుపతయ్య , తులసిరామ్, రామచంద్రయ్య, అవేజ్, ఉమర్ కోత్వాల్, షబ్బీర్ అహ్మద్, అబ్దుల్ హక్, పోతనపల్లి మోహన్ రెడ్డి, గోవింద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మికులను పనిలో పెట్టుకునేవారిపై కఠిన చర్యలు:జిల్లా ఎస్పీ




గద్వాల:జోగులాంబ గద్వాల్ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా జూలై 1 నుంచి చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-12 కార్యక్రమం పురోగతిని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు సమీక్షించారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా నిర్వహించిన 12వ ఆపరేషన్ ముస్కాన్ కోఆర్డినేషన్ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా రెండు ప్రత్యేక పోలీసు బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ బృందాలతో పాటు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, కార్మిక శాఖతదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గుర్తించిన బాలబాలికలను షెల్టర్ హోమ్‌లకు తరలిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తామని, 14 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్న వారిని కౌన్సెలింగ్‌కు పిలుస్తామని తెలిపారు. బాలల భవిష్యత్తు పరిరక్షణే ఆపరేషన్ ముస్కాన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆపరేషన్ ముస్కాన్-12 లో 2026 జూలై 22 నాటికి జిల్లాలో పురోగతి: మొత్తం రక్షించిన చిన్నారులు - 85 మంది (బాలురు 81, బాలికలు 4), రాష్ట్రానికి చెందిన పిల్లలు -67 మంది, ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు - 18 మంది, నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లు -24. ఈ గణాంకాలు జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతూ గణనీయమైన ఫలితాలు సాధిస్తున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్, డీసీఆర్‌బీ సీఐ టాటా బాబు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ సహదేవుడు, డీడబ్ల్యూఓ శాఖ అధికారి సునంద, డీసీపీఓ శాఖ నుంచి నరసింహనాయుడు, ఆర్డీఓ కార్యాలయం నుంచి డి.టి. విమోచన, డీఈఓ కార్యాలయం నుంచి జీసీడీఓ కర్రెప్ప, డీఎంహెచ్ఓ కార్యాలయం నుంచి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ జి. రాజు, డీఎల్ఓ కార్యాలయం నుంచి సీనియర్ అసిస్టెంట్ అబ్రహం, చైల్డ్ హెల్ప్‌లైన్--1098 కోఆర్డినేటర్ శివలీల, ఆపరేషన్ ముస్కాన్ బృందం ఎస్సైలు ఆర్. శేఖర్, సురేష్, డీసీఆర్‌బీ ఎస్సై సుకూర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అండగా కాంగ్రెస్..
## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వరకు పోరాటం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




షాద్‌నగర్ : పట్టణ కూడలిలో నీట్ పేపర్ లీకేజీ అంశంపై విద్యార్థులు నిర్వహించిన నిరసనకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ కారణంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. విద్యార్థులకు మద్దతుగా నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై లాఠీచార్జ్ చేయడాన్ని ఆయన ఖండించారు. విద్యార్థుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును గౌరవించాలని, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి



హైదరాబాద్ : నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థి యువతపై విచక్షణరహితంగా దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని జూలై 24న విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్ కు ఏఐవైఎఫ్, డివైఎఫ్ఐ, పివైఎల్, ఎఐఎఫ్డిఐ యువజన సంఘాలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాయని, ఈ బంద్ కు విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, మేధావులు, యువత,ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశాయి. బంద్ ను జయప్రదం చేయాలని బుధవారం రోజున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ కుంభకోణం వలన 21 మంది అమాయక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఈ ఆత్మహత్యలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వైఫల్యం వల్లనే వరుసగా జాతీయస్థాయి ప్రమాణాలు కలిగిన పరీక్షల పేపర్లు లీకేజీలు అవుతున్నాయని, విద్యార్థులు నష్టపోతున్న ఇప్పటివరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని గత కొన్ని రోజులుగా శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న విద్యార్థి యువత పట్ల కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. శాంతియుతంగా జంతర్ మంతర్ నుండి పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తున్న విద్యార్థి యువతపై విచక్షణరహితంగా కేంద్ర ప్రభుత్వం పోలీసులచే లాఠీ చార్జీలు,భాష్ప వాయుగోళాలు, వాటర్ కెనాన్లు ప్రయోగించి ఇష్టానురీతంగా దాడులు చేసి తీవ్రంగా గాయపరచడం జరిగిందని అన్నారు. విద్యార్థి యువతపైదాడికి పాల్పడిన పోలీసులపై విచారణ చేసి సస్పెండ్ చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయించాలని అన్నారు. జూలై 24న విద్యార్థి సంఘాలు నిర్వహించే విద్యాసంస్థల బంద్‌లో యువత,ప్రజలు మేధావులు, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కల్లూరు ధర్మేంద్ర( ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), నేర్లకంటి శ్రీకాంత్ ( ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్), కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ ( డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు) , కృష్ణ (పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ), సత్య ప్రసాద్ ( ఏఐవైఎఫ్), జావీద్, హాస్మీ, దేవేందర్(డివైఎఫ్ఐ),కె. కిరణ్, రాజు, కార్తీక్, సుధాకర్ (పివైఎల్) తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ కి మద్దతుగా దేవరకొండలో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం



దేవరకొండ: జూలై 23 (సమయం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ టీపీసీసీ పిలుపు మేరకు, కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీకి సంఘీభావంగా దేవరకొండ బస్టాండ్ ఎదురుగా నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత కూడా పాల్గొనిన సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమంలో రాహుల్ గాంధీ పై జరిగిన దాడి దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక దురదృష్టకర సంఘటన అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుడికి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు ఉందని, ఆ హక్కును కాలరాయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పై జరిగిన దాడి ఒక్క వ్యక్తిపై జరిగిన దాడి కాదు... రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిఅని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. నెహ్రూ-గాంధీ కుటుంబం దేశ స్వాతంత్ర్యం నుంచి భారతదేశ అభివృద్ధి వరకు ఎన్నో త్యాగాలు చేసిందని ఆయన పేర్కొన్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేశారని, ఇందిరా గాంధీ దేశ సమగ్రత కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని, రాజీవ్ గాంధీసాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టారని, సోనియా గాంధీకాంగ్రెస్ పార్టీని క్లిష్ట పరిస్థితుల్లో బలోపేతం చేశారని అన్నారు. అదే వారసత్వాన్ని కొనసాగిస్తూ రాహుల్ గాంధీ రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడని కొనియాడారు. ప్రజల తరఫున ప్రశ్నించే నాయకుడిని భయపెట్టాలని, ఆయన గొంతును అణిచివేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఎమ్మెల్యే ఆరోపించారు. రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎదుర్కోవాల్సిన ప్రభుత్వం, దాడులు మరియు కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడటం దేశానికి మంచిది కాదన్నారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ కి పెరుగుతున్న ప్రజాదరణ, కాంగ్రెస్ పార్టీకి వస్తున్న అపారమైన ఆదరణను చూసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భయపడుతోంది. అందుకే ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయాలని ప్రయత్నిస్తోంది. కానీ ప్రజాస్వామ్యాన్ని ఎవరూ అణచలేరు, సత్యాన్ని ఎవరూ దాచలేరుఅని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ . రేవంత్ రెడ్డి అధికారంలోకి తీసుకురావడమే మా లక్ష్యం అని అన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకిక విలువలను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి దేవరకొండ ప్రజల తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. అనంతరం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష పేపర్ లిక్ చేసిన BJP రాహుల్ గాంధీ ని అక్రమంగా అరెస్ట్ చేసిన సందర్భంగా ధర్నా



అమరచింత : తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మత్స్య శాఖ క్రీడలు మరియు యువజన శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గీత పారిశ్రామిక సహకార సంస్థ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సూచనమేరకులిఅమరచింత కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ రోజు అమరచింత మండల కేంద్రంలో నీట్ పరీక్ష పేపర్ లిక్ చేసిన BJP ఎడ్యుకేషన్ మినిస్టర్ ధర్మేధర్ ప్రధాన్ రాజీనామా చేయాలని భారత దేశ విద్యార్థులు ఢిల్లీ లోని జంతర్ మంతర్ దగ్గర నిరసన చేస్తుండగా వారిపై దీజ్పీ దుండగులు లాఠీచార్జి చేయడంతో, విద్యార్థులపై లాఠీఛార్జ్ ను ఖండిస్తూ PM నరేంద్ర మోదీ ఇంటిముందు ధర్నా చేస్తుండగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ని అక్రమంగా అరెస్ట్ చేసి, వారి పై దాడి చేసిన దీజ్పీ అనుచరులు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంగ్ (RSS) ఏర్పాటు చేసిన అఖిలభారత విద్యార్థి పరిషత్ (ABVP) ఎన్నో ఏళ్లుగా ఎక్కడైనా విద్యార్థులకు పేపర్ లీకేజ్లు, విద్యార్థులకు ఉన్న సమస్యలపై ముందు ఉండి పోరాటం చేసే వాళ్ళు ఇప్పుడు ఎందుకు నోరు మెదపడం లేదు. దేశంలోని ప్రజలకు వచ్చే ఆరోగ్య సమస్యలను నయం చేసే డాక్టర్ కోర్స్ కు సంబంధించిన నీట్ పరీక్ష పేపర్ లిక్ చేయడం ద్వారా అనేకమంది విద్యార్థులు మానసికంగా కృంగిపోయి ఆత్మహత్య చేసుకున్న మీరు ఎందుకు అఖిలభారత విద్యార్థి పరిషత్ (ABVP) మాట్లాడం లేదు, కేంద్ర ఎడ్యుకేషన్ మినిస్టర్ ధర్మేందర్ ప్రధాన్ ని రాజీనామా చేపిస్తే అయిపోయే పనిని మీరు ఎందుకు చేయడం లేదన్నారు. మొదట ABVP కానీ,RSS అనుబంధ సంస్థలు కేంద్ర మంత్రి రాజీనామా కోసం పోరాటం చేయండి. BJP గవర్నమెంట్ అధికారంని అడుపెట్టుకొని పేద విద్యార్థులపై దౌర్జన్యాన్ని లాఠీచార్జిలను చేయడం ఏమిటి, మీ బిజెపి నాయకుల పిల్లలు ఎవరైనా ఉంటే ఇలానే దాడి చేస్తారా అని ప్రశ్నించారు. కేంద్ర ఎడ్యుకేషనల్ దీజ్పీ మినిస్టర్ ధర్మేధర్ ప్రధాన్ ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని లేకపోతే వారి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐజజ జిల్లా కార్యదర్శి రమేష్ ముదిరాజ్ అమరచింత పట్టణ అధ్యక్షులు రవికాంత్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి , అమరచింత మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భర్త జింక రవి యాదవ్ , కౌన్సిలర్లు రాములు, వనిత ప్రకాశం, కోఆప్షన్ సభ్యులు తోఫిక్ ,వివిధ గ్రామాల సర్పంచులు శివ , శ్రీనివాసులు , ఉపసర్పంచ్లు శ్రీధర్ రెడ్డి, మహేష్ నాయక్ , మాజీగ్రుజ సభ్యులు వెంకటయ్య , మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు కమలాకర్ గౌడ్ , కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి , ST సెల్ మండల అధ్యక్షులు హనుమంత్ నాయక్, గ్రామ అధ్యక్షులు జగన్ రెడ్డి , బీసీ రెడ్డి , వెంకటయ్య , ప్రవీణ్ రెడ్డి , మోహన్ రెడ్డి , వెంకటరెడ్డి , విజయ్ , శంకర్ బాబు ,దాస్ , మహిపాల్ ,ముని , మహమ్మద్ , వీరేష్ గౌడ్ , రాకేష్ గౌడ్ , సత్య రెడ్డి , బాలరాజు , ఇమ్మనల్ , సురేందర్ రెడ్డి , కృష్ణ నాయక్ , శాంతి , కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వల్పకాలిక పంటల సాగును ప్రోత్సహించాలి

## జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న



**మహబూబాబాద్, జూలై 23, సమయం ప్రతినిధి :** ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు స్వల్పకాలిక పంట రకాలను ఎంపిక చేసుకోవడంతో పాటు ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. గురువారం జిల్లాలోని కురవి మండలంలోని రైతు వేదికలో జిల్లా వ్యాప్తంగా ఉన్న నర్సరీదారులకు ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఎల్ నినో పరిస్థితులు, నర్సరీ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జినుగు మరియన్న మాట్లాడుతూ రైతుల అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ శాఖ ఆమోదించిన, పేరొందిన రకాల నారును మాత్రమే నర్సరీల్లో పెంచాలని తెలిపారు. నర్సరీ చట్టంలోని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, లైసెన్స్ లేకుండా మిరప, కూరగాయల నారును విక్రయించరాదని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, నాణ్యతలేని నారును విక్రయించే వారిపై పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుని జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధిస్తామని స్పష్టం చేశారు. సదస్సులో ప్రధాన శాస్త్రవేత్త డా. ఎ. ప్రశాంత్, ఉద్యాన శాస్త్రవేత్త ఎల్. సుహాసిని రైతులకు భూసార పరీక్షలు, నీటి యాజమాన్యం, శాస్త్రీయ పద్ధతులు, కూరగాయలు, పూల సాగు, ఎండలను తట్టుకునే రకాలు, షేడ్‌నెట్‌లు, మల్చింగ్, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఉద్యాన పంటల సాగుపై సాంకేతిక సూచనలు అందించారు. ప్రతి గ్రామంలో ఆయిల్‌పామ్‌తో పాటు పండ్ల తోటలు, కూరగాయలు, మునగ, పూలు, మల్బరీ వంటి ఉద్యాన పంటలను విస్తృతంగా సాగు చేయాలని అధికారులు సూచించారు. ప్లాస్టిక్ మల్చింగ్, బిందు సేద్యం, నీటి కుంటలు, కూరగాయల పందిర్ల ఏర్పాటుకు ఉద్యాన శాఖ నుంచి రాయితీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అభ్యుదయ రైతుల విజయగాథలను ఇతర రైతులకు పరిచయం చేయడంతో పాటు ఎల్ నినో పరిస్థితుల్లో పంటల సాగు, నర్సరీ మొక్కల నాణ్యత ప్రమాణాలపై కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ. శ్రీనివాసరావు, ప్రధాన శాస్త్రవేత్త డా. ఎ. ప్రశాంత్, ఉద్యాన శాస్త్రవేత్త ఎల్. సుహాసిని, ఉద్యాన అధికారులు ఆర్. శాంతిప్రియ, ఎ.జె. శాంతి ప్రియదర్శిని, ఎం. స్రవంతి, మండల వ్యవసాయ అధికారి జి. నరసింహారావు, విస్తరణ అధికారులు, నర్సరీదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉద్యమానికి అండగా ఉంటాం



**వనపర్తి :** నీట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరసిస్తూ నెల రోజులుగా ప్రజాస్వామ్యయుతంగా ఉద్యమిస్తున్న విద్యార్థి,యువతపై కేంద్రప్రభుత్వం అణిచివేతను, దాష్టీకాని, దౌర్జన్యంను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. డిల్లీలో విద్యార్థులపై కేంద్రప్రభుత్వ అణిచివేతను నిరసిస్తూ రేపు హైదరాబాద్ లో బి.ఆర్.ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమానికి నియోజకవర్గం నుండి విద్యార్థి,యువత భారీగా తరలివెళ్లాలని నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో జరిగిన విద్యార్థి,యువత విభాగం ముఖ్య నాయకుల సమావేశములో దిశా నిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ద్వారా దేశవ్యాప్తంగా 7కోట్ల 50లక్షల మంది విద్యార్థులు నష్టపోయారని దీనికి నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉద్యమించడం హక్కు అని అటువంటి హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అణిచివేతను ప్రజ్వామ్యవాదులందరూ ఖండించాలని నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,చెన్నారం.రమేష్,మహమూద్, బండారు.కృష్ణ, చంద్రశేఖర్, డాక్టర్.డ్యానియల్,భాగ్యరాజ్, సయ్యద్.జమీల్,బాబు నాయక్ అస్లాం, ఇమ్రాన్,జిల్లా విద్యార్థి కో ఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్,యువత అధ్యక్షులు సూర్యవంశం.గిరి,మైనార్టీ సెల్ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్, యూసుఫ్, మండల యువత అధ్యక్షులు చిట్యాల.రాము, మునికుమార్,క్రాంతి,లక్మన్ గౌడ్,శివప్రసాద్ గౌడ్, శిరీవాటి.శంకర్,కుమార్,అలీమ్, తదితరులు ఉన్నారు.

# బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్ట్ ను నిరసిస్తూ వనపర్తిలో ధర్నా

**వనపర్తి. సమయం ప్రతినిధి. జులై 23:** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రామచందర్ రావు శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ, భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ విధ్వంసక చర్యలకు పాల్పడుతుండగా, తెలంగాణలో మాత్రం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నరపరాజు రామచందర్ రావు ని అరెస్టు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పిరికిపంద చర్య అని విమర్శించారు.

పోలీసు నిర్బంధాలు, అక్రమ అరెస్టులతో బీజేపీ నాయకులు, కార్యకర్తలను భయపెట్టలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా బీజేపీ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. శ్రీశైలం, కేతూరి బుడ్డన్న, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమాన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్, వారణాసి కల్పన, జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తకాపు శివారెడ్డి, గోర్ల బాబురావు, సీనియర్ నాయకులు చిత్తారి ప్రభాకర్, బాశెట్టి శ్రీనివాస్,



కొమ్ము సామెల్, కదిరే మధు, బచ్చు రాము, బోయెల్ల రాము, దాసరాజు ప్రవీణ్, గోపీనాథ్ యాదవ్, సూగూరు రాములు, ఎండి ఖలీల్, జిల్లా కార్యదర్శులు జంగం సురేందర్, కృష్ణబి గౌడ్, సరోజ, మోర్చాల జిల్లా అధ్యక్షులు అరవింద్ రెడ్డి, కవిత, గంధం ప్రవీణ్, కొమ్ము శ్రీనివాస్, మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్, చెన్నయ్య, రాజశేఖర్ గౌడ్, కంచ రవి, గోపీనాథ్తో పాటు జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, మోర్చాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**జడ్చర్ల , జూలై 23, సమయం ప్రతినిధి :** నీట్ పేపర్ లీకేజీ వ్యవహారాన్ని నిరసిస్తూ జడ్చర్లలో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఏఐసీసీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ఈ నిరసన చేపట్టారు.పాత బజార్ గాంధీ చౌరస్తా నుంచి నేతాజీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు, నీట్ పేపర్ లీకేజీపై ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఘటనపై విద్యార్థులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని, లేకపోతే కేంద్ర ప్రభుత్వం ఆయన్ను బర్తరఫ్ చేయాలని కోరారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, కుట్రలో పాలుపంచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే ఘటనలు పునరావృతం కాకుండా పారదర్శక పరీక్షల నిర్వహణకు చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు సమగ్ర దర్యాప్తు జరిపి, కుట్రలో పాలుపంచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే ఘటనలు పునరావృతం కాకుండా పారదర్శక పరీక్షల నిర్వహణకు చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో యెన్నం హెల్త్ కిట్ల పంపిణీ



**మహబూబ్ నగర్ :** నియోజకవర్గంలోని నవజాత శిశువుల తల్లులకు ' యెన్నం హెల్త్ కిట్లు 'ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన నియోజకవర్గంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రసవం జరిగే ప్రతి తల్లికి యెన్నం హెల్త్ కిట్ అందజేయడమే కాకుండా, వారికి హెల్త్ కార్డులను కూడా అందిస్తున్నామని తెలిపారు. తల్లి-శిశు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే ప్రసవానంతర సంరక్షణలో తల్లులు శిశువులు ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన సామగ్రి ఈ హెల్త్ కిట్లలో అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే పనులు పారదర్శకంగా నిర్వహించాలి

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్, ఆబాది రీసర్వే, ఉపాధ్యాయుల శిక్షణ, అంగన్వాడీ కేంద్రాలను కలెక్టర్ పరిశీలన

**మహబూబాబాద్, జూలై 23, సమయం ప్రతినిధి :** సర్వే పనులు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులకు సూచించారు. జిల్లాలోని కురవి మండలం కంచర్ల గూడెంలో ఆకస్మిక పర్యటన, గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటరు జాబితా సవరణ డిజిటలైజేషన్ ప్రక్రియ, ఆబాది రీసర్వే-గ్రామకంఠం సర్వే, ఎస్‌జీటీ ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఎస్ఐఆర్ ఓటరు జాబితా సవరణ డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా కొనసాగుతోందన్నారు. క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలు ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేశారని, వాటిని సక్రమంగా పూర్తి చేసి సంబంధిత అధికారులకు అందజేస్తే ఆన్‌లైన్‌లో డిజిటలైజేషన్ చేసి ఓటరు వివరాలను నిర్ధారించుకోవచ్చని తెలిపారు. గ్రామ, వార్డు, మండల, జిల్లా స్థాయిల్లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు (బీఎల్ఏలు)తో సమావేశాలు నిర్వహిస్తున్నామని, ఎలాంటి పొరపాట్లు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు అధికారులు, రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. జిల్లాలో ప్రత్యేక హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేసి, జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణలో పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రక్రియను పకడ్బందీగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో రీసర్వేకు ఎంపికైన 70 గ్రామాల్లో ఇప్పటివరకు 11 గ్రామాల గ్రామకంఠం, ఆబాది రీసర్వే పూర్తయ్యిందన్నారు. కంచర్ల గూడెంలో జరుగుతున్న సర్వే వివరాలను అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్) శ్రీనివాసులు వద్ద నుంచి తెలుసుకుని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఖచ్చితమైన సమాచారంతో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో జరుగుతున్న ఎస్‌జీటీ ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలని తెలిపారు. శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులతో మాట్లాడి వారు నేర్చుకున్న అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సత్యనారాయణమూర్తి, డీఎస్‌వో అప్పారావు, ఎంఈఓ బాలాజీ, హెచ్‌ఎం వాహిద్, ఆర్‌పీలు వెంకటేష్, శివప్రసాద్, శేఖర్, ఓంకార్, వెంకటేశ్వర్లు, స్థానిక తహసీల్దార్ విజయ, ఎంపీడీవో వీరబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి విద్యార్థి సంఘాల పిలుపు

**మహబూబాబాద్, జూలై 23, సమయం ప్రతినిధి :** నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 24న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలైన పీడీఎస్యు , ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు.గురువారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విద్యార్థి సంఘాల ఐక్యరాచరణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పాట్ల మధు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధు, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి వికాస్ మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీల కారణంగా విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటోందని, లక్షల రూపాయలు ఖర్చు చేసి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని వారు ఆరోపించారు. విద్యార్థుల నిరసనల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును కూడా వారు తీవ్రంగా ఖండించారు. బంద్‌కు విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు సహకరించి విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు నందీశ్వర్, గౌతమ్, మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతిబసు, నాయకులు వంశీ, నవీన్, వినోద్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# గర్భస్రావాలకు అడ్డుకట్ట

**వేర్వేరు త్రైమాసికాల్లో జరిగే గర్భస్రావాలకు వేర్వేరు కారణాలుంటాయి. ఆరోగ్య సమస్యలు, జన్యు సమస్యలు మొదలు గర్భాశయ నిర్మాణంలో లోపాల వరకూ అనేక కారణాలు గర్భస్రావాలకు దారి తీస్తాయి. కాబట్టి కారణాన్ని కనిపెట్టి తదనుగుణమైన చికిత్సలను ఆశ్రయించాలంటున్నారు వైద్యులుగర్భధారణను మూడు త్రైమాసికాల్లో విభజిస్తే, మొదటి త్రైమాసికంలోనే గర్భస్రావ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.**

సమయం ప్రతినిధి

**మొదటి త్రైమాసికం:** గర్భం దాల్చిన మొదటి మూడు నెలల్లో జరిగే గర్భస్రావాలకు క్రోమోజోమ్స్‌లో లోపాలు ప్రధాన కారణం. అండం, వీర్యం ఆరోగ్యంగానే ఉన్నప్పటికీ, అవి రెండూ కలిసి పిండం తయారైనప్పుడు, దాన్లో క్రోమోజోమల్ మల్టిప్లికేషన్ సక్రమంగా జరగని సందర్భాల్లో, లోపాలతో కూడిన పిండం ఏర్పడుతుంది. ఈ పిండానికి పెరిగే స్వభావం ఉండదు కాబట్టి దానంతట అదే గర్భస్రావం ద్వారా బయటకు వచ్చేస్తుంది. భార్యాభర్తల కుటుంబాల్లో క్రోమోజోమ్ సంబంధిత సమస్యలున్నప్పుడు కూడా గర్భాశయంలో అసాధారణ పిండాలు ఏర్పడి, గర్భస్రావానికి దారి తీస్తాయి

**రెండో త్రైమాసికం:** మూడో నెల దాటిన తర్వాత గర్భస్రావానికి ప్రధాన కారణం... 'సర్వైకల్ ఇన్‌కాంపిటెన్స్'. ప్రసవ సమయంలో తెరుచుకుని, మూసుకుపోవలసిన గర్భసంచి ద్వారమైన సర్విక్స్, కొందరికి వదులుగా ఉంటుంది. నెలలు నిండేకొద్దీ శరీరంలో చోటుచేసుకునే హార్మోన్ల మార్పుల వల్ల, పెరిగే బరువు వల్ల పిండం సర్విక్స్ గుండా బయటకొచ్చేస్తుంది. అలాగే కొందరికి గర్భసంచి నిర్మాణంలో లోపాలుంటాయి. ఇలా పుట్టుకతోనే గర్భాశయ సమస్యలను వెంట తెచ్చుకున్న గర్భిణులు రెండో త్రైమాసికంలో గర్భస్రావ సమస్యను ఎదుర్కోవచ్చు. కొందరికి గర్భాశయ నిర్మాణ లోపాలతో పాటు, సర్వైకల్ ఇన్‌కాంపిటెన్స్ కూడా ఉండొచ్చు.

**మూడో త్రైమాసికం:** 24 వారాలు దాటిన తర్వాత జరిగే గర్భస్రావాన్ని ప్రి టర్మ్ లేబర్‌గా పరిగణించాలి. ఈ పరిస్థితి 25 వారాల నుంచి 35 వారాల్లోపు తలెత్తవచ్చు. సాధారణంగా గర్భంలో పెరిగే బిడ్డ 37 వారాలకు పూర్తి పరిణతి పొంది, 40 వారాలకు ప్రసవం ద్వారా బయటి ప్రపంచంలోకి అడుగు పెడుతుంది. కాబట్టి 37 వారాల్లోపు జరిగే ప్రసవాలన్నిటినీ ప్రి మెచ్యూర్‌గానే పరిగణించాలి. 34 నుంచి 37 వారాల్లోపు ప్రసవమైతే ప్రి మెచ్యూర్‌గా, 34 వారాల్లోపు జరిగే ప్రసవాన్ని వెరీ ప్రి మెచ్యూర్‌గా వైద్యులు పరిగణిస్తారు. గర్భాశయ నిర్మాణంలో లోపాలు, సర్విక్స్ వదులుగా ఉండడమే ఇందుకు ప్రధాన కారణం. ఏడు, ఎనిమిది నెలల్లో జరిగే ప్రసవాలన్నీ ఈ కోవకు చెందినవే! అలాగే మధుమేహం ఉన్న మహిళలు, వెజైనల్ ఇన్‌ఫెక్షన్లు గర్భసంచికి వ్యాపించిన మహిళల్లో, ఉమ్మసంచిలోని మెంబ్రేన్స్‌కు ఇన్‌ఫెక్షన్ సోకి, అది త్వరగా బ్రేక్ అయిపోయి, ప్రసవమైపోతుంది.

## ప్రిమెచ్యూర్ లేబర్

అధిక బరువు, పిసిఒడి, మధుమేహ కుటుంబ చరిత్ర, కదలకుండా గంటల తరబడి పని చేయడం, అస్తవ్యస్థ జీవనశైలి, ఆహారశైలి వల్ల మధుమేహం, అధిక రక్తపోటు సమస్యలు పెరుగుతున్నాయి. గర్భధారణ వయసు ఎంత ఆలస్యమైతే, మధుమేహం, అధిక రక్తపోటు ముప్పు అంత ఎక్కువగా ఉంటుంది. గర్భిణుల్లో 6 నుంచి 8 నెలల్లో మధుమేహం, అధిక రక్తపోటు పెరగడం, ఫలితంగా బిడ్డకు రక్తప్రసరణలో లోపం తలెత్తి, ఆక్సిజన్, పోషణ అందక కడుపులోనే బిడ్డ చనిపోయే అవకాశాలు ఉండడం వల్ల అంతకంటే ముందే వైద్యులు, గర్భిణులను ప్రి మెచ్యూర్ లేబర్‌కు గురి చేయక తప్పడం లేదు. ఇలాంటి సందర్భాల్లో గర్భిణి, బిడ్డ ఆరోగ్య పరిస్థితి ఆధారంగా సాధారణ ప్రసవం చేయవచ్చా, లేదంటే సర్జరీని ఆశ్రయించాలా? అన్నది వైద్యులు నిర్ణయిస్తారు. కొందరు గర్భిణుల్లో అధిక రక్తపోటు వల్ల మెదడులో నీరు చేరి, మూర్ఛలొచ్చే అవకాశాలుంటాయి. వైద్యులు, ముందస్తు లక్షణాల ద్వారా ఈ పరిస్థితిని అంచనా వేసి, వెంటనే సిజేరియన్ చేసేస్తూ ఉంటారు.

## ఆరోగ్యాన్ని గాడిలో పెట్టుకుని...

గర్భస్రావాలకు ఆస్కారం లేకుండా నెలలు నిండి పండంటి బిడ్డను ప్రసవించాలనుకునే ప్రతి మహిళా, గర్భధారణకు ముందే ఆరోగ్య సమస్యలను సరిదిద్దుకుని, పరిపూర్ణ ఆరోగ్యాన్ని సమకూర్చుకోవాలి. ప్రి డయాబెటిక్ దశలో ఉన్న మహిళలు, ఆ సమస్యను ఆహార నియమాలు, వ్యాయామంతో నియంత్రించుకుని, ఆ తర్వాత ప్రెగ్నెన్సీకి ప్రయత్నించడం ఉత్తమం. ప్రి డయాబెటి?సతో గర్భం దాల్చినప్పుడు, గర్భంతో పెరిగే హార్మోన్ల వల్ల ప్రి డయాబెటిస్, డయాబెటి?సగా మారిపోతుంది. కాబట్టి ముందే జాగ్రత్త పడాలి. మధుమేహానికి మందులున్నప్పటికీ, గర్భంతో ఉన్నప్పుడు మధుమేహాన్ని అదుపు చేయడానికి కొన్ని అడ్డంకులు ఎదురవుతాయి. బిడ్డకు పోషణ అందాలి కాబట్టి ఆహార నియమాలు సాధ్యపడవు. అన్ని మందులూ వాడుకునే వీలుండదు. కాబట్టి ముందు నుంచే ఆరోగ్యాన్ని గర్భధారణకు అనువుగా ఉంచుకోవాలి. విటమిన్ లోపాలు, ఇన్‌ఫెక్షన్లు ఇతరత్రా ఆరోగ్య సమస్యలన్నిటినీ సరిదిద్దుకోవాలి.

## నెల తప్పిన వెంటనే...

సాధారణంగా మూడో నెల వరకూ గర్భిణులు వైద్యులను కలవవలసిన అవసరం లేదనుకుంటారు. కానీ మొదటి ఐదు నెలలే అత్యంత కీలకం. కాబట్టి నెల తప్పిన వెంటనే వైద్యులను కలవడం అవసరం. ముందు ఎలాంటి పరీక్షలూ చేయించుకోని గర్భిణులకు వైద్యులు అవసరమైన పరీక్షలు సూచిస్తారు. ఆహార నియమాలతో పాటు వ్యాయామాలనూ సూచిస్తారు. గర్భధారణకు ముందే వ్యాయామాలు చేయడం ఎంతో అవసరం. దీంతో శరీర పటుత్వం పెరుగుతుంది. అలాగే గర్భం దాల్చిన తర్వాత మొదటి ఐదు నెలలూ ఎక్కువ బరువు పెరగకూడదు. ఇద్దరు మనుషులకు సరిపడా తినాలని ఎక్కువ తినడం వల్ల బరువు పెరిగితే, ఐదో నెలకే అధిక రక్తపోటు, మధుమేహం వచ్చేస్తాయి. కాబట్టి గర్భిణులు ప్రతి నెలా వైద్యులను కలుస్తూ, బరువును అదుపులో ఉంచుకుంటూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలి.

## ముందస్తు చికిత్సలతో...


గర్భస్రావాలకు కారణమైన ఫైబ్రాయిడ్స్‌ను సర్జరీతో తీయించుకోవాలి. గర్భాశయ నిర్మాణంలో లోపాలుంటే వాటిని సరిచేయించుకోవాలి. మూడో నెలలో సర్విక్స్ వదులుగా ఉందని తేలితే, కుట్టుతో సరిచేసుకోవచ్చు. క్రోమోజోమ్ సమస్యలను చికిత్సతో సరిదిద్దే వీలుండదు. కాబట్టి సహజసిద్ధంగా గర్భధారణ జరిగే వరకూ ఎదురుచూడక తప్పదు.

## అపోహలు - వాస్తవాలు

బొప్పాయి తింటే గర్భస్రావం అయిపోతుందన్నది అపోహ మాత్రమే! బొప్పాయి, పైనాపిల్ వల్ల గర్భిణులకు ఎలాంటి ముప్పు ఉండదు. పండిన బొప్పాయిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి కాబట్టి గర్భిణి ఈ పండును తినడం అవసరం. పచ్చి బొప్పాయిలో లేటెక్స్ అనే పదార్థం, గర్భాశయ సంకోచ వ్యాకోచాలను ప్రేరేపిస్తుంది. కాబట్టి బొప్పాయి గురించి ఒక అపోహ పాతుకుపోయింది. అయితే పండిన బొప్పాయిని గర్భిణులు నిస్సందేహంగా తినొచ్చు. పైనాపిల్ తినడం వల్ల, కొబ్బరినీళ్లు తాగడం వల్ల పుట్టబోయే పిల్లలకు వెంట్రుకలు పెరగవు అన్నది కూడా అపోహే! జన్యుపరమైన కారణాల వల్లే, పసికందులకు వెంట్రుకలు తక్కువగా ఉంటూ ఉంటాయి.

# వరకట్నపు హత్యలు ఇంకెన్నాళ్లు?






**సమయం ప్రతినిధి:** ఐక్యరాజ్యసమితి మహిళా విభాగంలో నేను పనిచేసిన కాలంలో స్త్రీ హత్య (ఫెమిసైడ్-స్త్రీలను, బాలికలను కేవలం జెండర్ కారణంతో చంపడం. 1970వ దశకంలో ఈ పదం ప్రాచుర్యం పొందింది) భావనకు గుర్తింపు సాధించేందుకు విశేష కృషి జరిగింది. ఆ కృషి 1994లో బెలెండో పారా ఒప్పందం (మహిళలపై హింసను మానవ హక్కుల ఉల్లంఘనగా గుర్తించిన ప్రప్రథమ అంతర్జాతీయ ఒడంబడిక)లోను ప్రతిబింబించింది. భారత్‌లో ఏ నేరాన్ని అయినా నిజంగా ఫెమిసైడ్ అని చెప్పాలంటే అది వరకట్న మరణమే అవుతుంది.వరకట్న సంబంధిత ప్రతి విషాదమూ జాతి అంతరాత్మను అమితంగా కలచివేస్తుంది. ఈ విషాదాలు వార్తల్లోకి వచ్చినా రాకపోయినా ప్రతి రోజూ ఎక్కడో ఒకచోట సంభవిస్తూనే ఉన్నాయి. స్త్రీలను దేవీత్రయం-లక్ష్మి, సరస్వతి, పార్వతిగా పూజించే భారతదేశం స్త్రీల గౌరవాన్ని ఒక వినిమయ సరుకుగా ఎందుకు పరిగణిస్తోంది? స్వాతంత్ర్య శతాబ్ది (2047) నాటికి వికసిత భారత్‌గా ప్రభవించాలని ఆరాటపడుతున్న భారత్ తన కుమార్తెల విలువను వాహనాలు, నగదు, బంగారం, గృహాలతో నిర్ణయించడం క్షమార్హం కాని అవివేకం కాదా?వరకట్నం ఒక ఆచారం కాదు, ఒక కానుక కాదు, వివాహ మహోత్సవాలలో ఆడంబరపూర్వకంగా ప్రదర్శితమయ్యే 'కుటుంబ ప్రతిష్ఠ' కాదు. అదొక విపణి. వివాహం తన ఆత్మను కోల్పోతున్న సంత అది. వివాహ సమయంలో తల్లిదండ్రులు తమ కుమార్తెకు స్వచ్ఛందంగా ఇచ్చే భూమి, ఆభరణాలు, గృహోపకరణాలు మొదలైన వాటిని స్త్రీ ధనంగా పరిగణించడం మన సమాజంలో పురాతన కాలం నుంచీ వస్తోన్న సంప్రదాయం. మెట్టింటిలో తమ బిడ్డ ఆర్థిక భద్రతకు, గౌరవానికి, స్వతంత్ర ప్రతిపత్తికిగాను కన్నవారు ఆ ఆస్తులను ఇస్తారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఆ సిరి సంపదలపై కుమార్తే ఏకైక హక్కుదారు. భర్త కుటుంబాన్ని సంపద్వంతం చేసేందుకు కాక, మహిళా సాధికారతకు ఆలంబన అయ్యే సంప్రదాయమే స్త్రీ ధనం. ఆధునిక వరకట్నం అనేది స్త్రీ ధనం భావన వికృత రూపం. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడానికి రూపొందించిన ఒక సాధికారిక యంత్రాంగం నుంచి.. మహిళలను సరుకులుగా మార్చే, తరచుగా గృహహింసను ప్రేరేపించే ఒక బలవంతపు లావాదేవీల డిమాండ్‌గా ఇది రూపాంతరం చెందింది.వరకట్నం సాంఘిక దురాచారం మాత్రమే కాదు, అది పచ్చని సంసారంలో హింసకు తావిచ్చే ఒక అనాగరిక వ్యవహారం. డిమాండ్‌తో ప్రారంభమై హక్కుగా అది పరిణమిస్తుంది. ఈ క్రమంలో భౌతిక హింస చోటుచేసుకుని ఆత్మహత్య, హత్యకు పురిగొల్పుతుంది. కులమతాలు, వర్గాలు, ప్రాంతాలకు అతీతంగా కుటుంబ వ్యవస్థ అంతటా ఈ దురాచారం ప్రబలంగా ఉన్నది. 2024లో భారతదేశంలో 5,737 వరకట్న మరణాలు నమోదయ్యాయి. ప్రతిరోజూ ఇంచుమించు 16 మంది మహిళలు మరణం పాలయ్యారు. కేవలం 35శాతం కేసులలో మాత్రమే విచారణ పూర్తయి నిందితులకు శిక్షలు పడ్డాయి.వరకట్నం ఒక పురుషుడి గౌరవానికి భంగం కలిగించే వ్యవహారం. కట్నాన్ని డిమాండ్ చేసి తీసుకునే పురుషుడు తనకుతానుగా తన మార్కెట్ ధరను నిర్ణయిస్తున్నాడు. తన పురుషార్థాన్ని, పురుషత్వం-జీవన సామర్థ్యాలు, వ్యక్తిత్వం-విలువను తగ్గించుకుంటున్నాడు. విషాదమేమిటంటే వరకట్నం డిమాండ్లు అరుదుగా మాత్రమే బహిరంగంగా వ్యక్తమవుతాయి. సర్వసాధారణంగా అవి మర్యాదపూర్వకమైన సామాజిక భాషచాటున దాగి ఉంటాయి. నూతన వధూవరులు కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు సహాయపడడం, పెళ్లి ఖర్చులన్నీ వధువు కుటుంబం వారే భరించాలనడం మొదలైన కోరికలుగా అవి ఉండడం కద్దు. అమ్మాయికి ఇచ్చే ఆస్తుల గురించి తేలేదాకా వరుడి కుటుంబం ఆ సంబంధాన్ని ఒప్పుకుంటున్నదీ లేనిదీ చెప్పదు. యువతులు దీన్నొక ముందస్తు హెచ్చరికగా తీసుకోవాలి. విద్య, ఉద్యోగ హోదా కూడా చాలా ముఖ్యం. మానసిక సంసిద్ధత కూడా అంతకంటే ముఖ్యమైనది. వరకట్నం ఆశించే సంబంధం నుంచి వైదొలగడం అంటే నిశ్చితార్థం లేదా వివాహం రద్దు కావడం కాదు. అది ఆత్మరక్షణ. వధువుల వ్యక్తిగత సాధికారతకు అదొక కీలకమైన చర్య. వరకట్న విషాదాలను నివారించడంలో యువతుల తల్లిదండ్రులకు చాలా బాధ్యత ఉన్నది. తొలుత అసలు వరకట్నం ఇచ్చేందుకు అంగీకరించకూడదు. వివాహానంతరం వరకట్నాన్ని డిమాండ్ చేస్తే 'ఆ వివాహ బంధాన్ని ఎలాగైనా కాపాడాలి' అనీ, 'ఎట్టి పరిస్థితులలోను కూతురి కాపురాన్ని నిలబెట్టాలి' అని ఆలోచనలు చేయవలసిరావడం అనివార్యమవుతుంది. భర్తతో సర్దుకుపోవాలని, రాజీపడాలని లేదా కుటుంబ గౌరవాన్ని దృష్టిలో ఉంచుకోవాలని యువతులకు ప్రతి ఒక్కరూ సలహా ఇస్తుంటారు. హింసాత్మక వాతావరణం నెలకొన్న సంసారంలో గౌరవం లభిస్తుందా? కష్టాల్లో పడ్డ ఆడపడుచులకు తల్లిదండ్రుల గృహం ఒక రక్షణాశ్రయం కావాలేగానీ, ఒక న్యాయస్థానం కాకూడదు. వరకట్న వేధింపులలో అత్త, ఆడబిడ్డ, మహిళా బంధువుల పాత్ర సైతం క్రూరంగా ఉండడం కద్దు. ఒక మహిళ కష్టాలకు తోటి మహిళే కారణమవడం విచారకరం! మన సమాజంలో పితృస్వామ్య వ్యవస్థ సంప్రదాయాలు ఇంకా బలంగా వర్ధిల్లుతున్నాయంటే అందుకు కారణం పితృస్వామ్య అణచివేతలలో మహిళలు భాగస్వాములవడం కూడా అని చెప్పక తప్పదు. భారతదేశంలో వరకట్నాన్ని ఇవ్వడం, తీసుకోవడం నిషిద్ధం. 1961లోనే వరకట్న నిషేధ చట్టం అమలులోకి వచ్చింది. భారతీయ న్యాయసంహితలోని సెక్షన్ 80 వరకట్న మరణాలకు సంబంధించినది. అది నిందితులకు కఠిన శిక్షలు నిర్దేశించింది. క్రూరత్వం, వేధింపులు మొదలైన నేరాలపై విచారణ సెక్షన్ 85 కింద జరుగుతుంది. చట్టం పటిష్ఠంగా ఉన్నది. మరి అది సరైన రీతిలో అమలవుతున్నదా? చట్టాలను అమలుపరచనప్పుడు నేరాలను ఎలా నిరోధించగలుగుతాము? వరకట్న సంబంధిత కేసులలో చాలామంది నిందితులు నిర్దోషులుగా విడుదలవుతున్నంత మాత్రాన అవి తప్పుడు కేసులు కావు. విచారణలో జాప్యం, సామాజిక ఒత్తిడి, కోర్టు వెలుపల పరిష్కారాలు మొదలైన కారణాలతోనే చాలామంది నిర్దోషులుగా విడుదలవుతున్నారు.మరి వరకట్న నేరాలను అరికట్టడమెలా? వరకట్న ఆచారాన్ని నిరోధించడమే. యువతులకు సాధికారత కల్పించడం ద్వారా వరకట్నాన్ని వ్యతిరేకించేలా చేయాలి. సంబంధిత చట్ట నిబంధనలను కచ్చితంగా అమలుపరచాలి; సంరక్షణ చర్యలు ముఖ్యం. ఈ నేరాలు, ఘోరాలు జరిగినప్పుడు వెన్వెంటనే అధికార వ్యవస్థకు సమాచారమందించి, బాధితులకు సహాయక చర్యలు చేపట్టాలి. బాధ్యతాయుతమైన పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలి. నమోదైన కేసులపై విచారణ సత్వరమే జరిగేలా చూడాలి. జరిగిన నేరానికి భర్త, అత్తమామలు, ఆడబిడ్డలు, ఇతర బంధువులను జవాబుదారీ చేయాలి. బాధితుల మానసిక ఆరోగ్యంపై కూడా శ్రద్ధ చూపాలి. వరకట్న దురాచారాన్ని నిర్మూలించి తీరాలి. అది ధర్మ విరుద్ధమైనది, అనాగరికమైనది. మహిళ హుందాను ఉల్లంఘిస్తుంది. పురుషుడి గౌరవాన్ని తగ్గిస్తుంది. కుటుంబాన్ని అవినీతిపాలు చేస్తుంది. సమభాగస్వామ్యమైన వివాహవ్యవస్థను విషతుల్యం చేస్తుంది. బలవంతపు చర్యలను ఏ ఆచారమూ అంగీకరించదు. వరకట్నాన్ని తీసుకోవడం ఏ కుటుంబానికీ గౌరవనీయం కాదు. ఆర్థిక లావాదేవీతో ప్రారంభమయ్యే ఏ వివాహమూ పవిత్రమైనది కాజాలదు.




# రా ఎన్టీఆర్.. సంచలన నిర్ణయం

'రా ఎన్టీఆర్'.. ఈ మధ్య సోషల్ మీడియానే కాకుండా.. టాలీవుడ్ సర్కిల్స్‌లో సైతం హాట్ టాపిక్‌గా మారిన పేరు. ఎన్టీఆర్ అభిమానులుగా పరిచయం చేసుకుంటూ.. వంద కోట్ల రూపాయలతో ఆయన పేరు మీద సేవా కార్యక్రమాలు చేపడతామని, ఊరు–వాడ పేరుతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని.. ఈ సంస్థ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు అనూహ్యంగా ఈ సంస్థ క్లోజ్ అయిపోయింది. ఈ విషయాన్ని స్వయంగా 'రా ఎన్టీఆర్' సంస్థ ప్రకటించింది. అధికారిక ట్విట్టర్ అకౌంట్ ద్వారా ఈ విషయాన్ని తెలియజేస్తూ.. 'సంస్థ క్లోజ్ అయ్యేందుకు ప్రయత్నించి విజయం సాధించిన వారందరికీ అభినందనలు' అని సంస్థ ప్రతినిధులు పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్‌పై రకరకాలుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. అందులో ఎక్కువగా అనుమానాలే ఉండటం విశేషం. "ఎందుకు ఈ సంస్థను ప్రారంభించారు? ఇప్పటి వరకు ఏమేం సేవలు చేశారు? ఇప్పుడెందుకు ఈ సంస్థను మూసేస్తున్నారు? నిజంగా సేవ చేసేందుకే ఈ సంస్థను స్థాపించారా? లేదంటే, హీరో పేరు చెప్పుకుని పబ్లిసిటీతో పాటు ఇంకా ఏమైనా ప్లాన్ చేశారా? అసలు వీళ్లంతా ఎవరు?" అనేలా 'రా ఎన్టీఆర్' ట్వీట్‌కు అనుమానాలు వ్యక్తం చేస్తూ.. నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అసలు హీరో ప్రమేయం లేకుండా, హీరో చేసినట్లుగానే సేవా కార్యక్రమాలు చేయాలని అనుకోవడం ఏంటి? అభిమాన కథానాయకుడు ఎన్టీఆర్ నుంచి అధికారిక ప్రకటన వచ్చిన తర్వాత కూడా.. ఈ సంస్థ వెనకడుగు వేయకుండా.. ఇంకా ఇంకా రెట్టించేలా కొన్ని పనులు చేపట్టడం చూసి.. సీరియస్‌గా వార్నింగ్ ఏమైనా వచ్చిందా? అనేలా కూడా డౌట్స్ వ్యక్తమవుతున్నాయి. ఏదిఏమైనా ఈ మధ్యకాలంలో ఒక అభిమాన సంఘం ఇలా ప్రవర్తించిన దాఖలాలు అయితే లేనే లేవనే చెప్పాలి. ఎన్టీఆర్ అభిమానుల పేరిట ఏర్పాటైనట్లుగా చెప్పుకుంటున్న ఈ సంస్థ.. రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, అందుకోసం రూ.100 కోట్ల నిధులు వినియోగిస్తామని ప్రకటించడంతో.. ఒక్కసారిగా వార్తలలో హైలెట్ అయ్యింది. కాకపోతే, వెంటనే ఎన్టీఆర్ టీమ్ యాక్టివ్ అవడం, ఆ సంస్థకు, ఎన్టీఆర్‌కు సంబంధమే లేదని ప్రకటించడంతో.. ఆదిలోనే 'రా ఎన్టీఆర్'కు ఎదురుదెబ్బ పడింది. అభిమాన సంఘాల నుంచి కూడా ఈ సంస్థపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో.. 'రా ఎన్టీఆర్' ప్రతినిధి సాయిరూప్ మీడియా ముందుకు వచ్చి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఎన్టీఆర్‌కు తమని దూరం చేయడానికి జరుగుతున్న ప్రక్రియగా ఈ వ్యతిరేకతపై ఆయన రియాక్ట్ అయ్యారు. ఇలా రియాక్ట్ అయిన నాలుగు రోజులకే.. ఇప్పుడీ సంస్థను క్లోజ్ చేస్తున్నట్లుగా ప్రకటించడంతో సరికొత్త అనుమానాలకు తావిస్తుందంటూ.. కొందరు విశ్లేషిస్తున్నారు. మరి ఈ అనుమానాలపై సాయిరూప్ మరోసారి మీడియా ముందుకు ఏమైనా వస్తారేమో చూద్దాం..




# బండ్ల గణేశ్‌కు చుక్కెదురు

సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ కు ఆస్తి వేలం వివాదంలో సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. జూబ్లీహిల్స్‌లోని తన కుటుంబానికి చెందిన ఆస్తిని యూనియన్ బ్యాంక్ వేలం వేయడాన్ని సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. దీంతో ఈ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు యథాతథంగా కొనసాగనుంది. ఈ కేసు శ్రీ పరమేశ్వర పౌల్ట్రీ ఫార్మ్ లిమిటెడ్‌కు సంబంధించిన రుణాల నేపథ్యంలో ప్రారంభమైంది. ఆ సంస్థ తీసుకున్న రుణాలకు బండ్ల గణేశ్ కుటుంబ సభ్యులు హామీదారులుగా నిలిచారు. రుణ బకాయిలు చెల్లించకపోవడంతో యూనియన్ బ్యాంక్ సర్ఫేసీ (SARFAESI) చట్టం కింద 2019లో హామీదారుల ఆస్తిని స్వాధీనం చేసుకుంది. అనంతరం 2022లో నిర్వహించిన వేలంలో జూబ్లీహిల్స్ ఆస్తిని సుమారు రూ.8.51 కోట్లకు విక్రయించింది. వేలం ప్రక్రియను ప్రశ్నిస్తూ బండ్ల గణేశ్ రుణ వసూళ్ల ట్రిబ్యునల్ (డీఆర్టీ)ను ఆశ్రయించారు. డీఆర్టీ మొదట వేలాన్ని రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే ఆ నిర్ణయాన్ని యూనియన్ బ్యాంక్ తెలంగాణ హైకోర్టులో సవాల్ చేసింది. కేసును పరిశీలించిన హైకోర్టు బ్యాంక్ వాదనను సమర్థిస్తూ డీఆర్టీ తీర్పును రద్దు చేసింది.

ఈ సందర్భంగా బండ్ల గణేశ్ తరఫు న్యాయవాదులు, సంబంధిత కంపెనీపై జాతీయ కంపెనీ న్యాయ ట్రిబ్యునల్ (చీజూ)లో దివాళా పరిష్కార ప్రక్రియ కొనసాగుతున్నందున వేలం చెల్లదని వాదించారు. అయితే యూనియన్ బ్యాంక్ తరఫు న్యాయవాదులు, వేలానికి వెళ్లిన ఆస్తి కంపెనీది కాదని, రుణాలకు హామీ ఇచ్చిన వ్యక్తుల వ్యక్తిగత ఆస్తి అని పేర్కొన్నారు. అందువల్ల సర్ఫేసీ చట్టం ప్రకారం బ్యాంక్ చర్యలు చట్టబద్ధమేనని వాదించారు. హైకోర్టు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేయడంతో బండ్ల గణేశ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే అత్యున్నత న్యాయస్థానం కూడా హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో యూనియన్ బ్యాంక్ చేపట్టిన ఆస్తి వేలం ప్రక్రియకు మరోసారి న్యాయపరమైన మద్దతు లభించినట్లైంది. ఈ తీర్పుతో బండ్ల గణేశ్‌కు ఈ కేసులో ప్రస్తుతం ఎలాంటి ఊరట లభించలేదు. ఈ విషయంపై బండ్ల గణేష్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'షేక్‌పేటలోని అపర్ణా సినార్ వ్యాలీలో ఉన్న 500 గజాల ఒక్క ప్రాపర్టీ మాత్రమే ఈ కేసుకు సంబంధించినది. కొందరు నా మొత్తం ఆస్తి ఈ కేసుకు సంబంధించినదని లేదా మొత్తం ఆస్తినే కోల్పోయానని అపోహ పడుతున్నారు. అది పూర్తిగా అవాస్తవం. ఈ కేసు షేక్‌పేటలోని అపర్ణా సినార్ వ్యాలీలో ఉన్న 500 గజాల ఒక్క ప్రాపర్టీకి మాత్రమే పరిమితమైంది. ఆ ప్రాపర్టీని యూనియన్ బ్యాంక్ 2022లో రూ8.51 కోట్లకు విక్రయించారు. ఆ విక్రయాన్ని నేను చట్టపరంగా సవాలు చేశాను. డీఆర్‌టీలో మాకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ, అనంతరం హైకోర్టు మరియు సుప్రీంకోర్టులో మా పిటిషన్ తిరస్కరించబడింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తుది తీర్పును నేను సంపూర్ణంగా గౌరవిస్తున్నాను. భారత న్యాయవ్యవస్థపై నాకు పూర్తి విశ్వాసం ఉంది. న్యాయస్థానాల తీర్పులను గౌరవించడం ప్రతి పౌరుని బాధ్యతగా భావిస్తున్నాను. అందువల్ల సుప్రీంకోర్టు తీర్పును శిరసావహిస్తూ, భారత రాజ్యాంగం, న్యాయవ్యవస్థ పట్ల నా గౌరవాన్ని మరోసారి వ్యక్తం చేస్తున్నాను' అని పేర్కొన్నారు.




# 'వారణాసి' టైటిల్ ఇచ్చేశా..

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న చిత్రం 'వారణాసి'. ఈ టైటిల్ గురించి కొద్దిరోజులుగా దర్శకుడు సుబ్బారెడ్డి, వారణాసి చిత్ర నిర్మాత కెఎల్ నారాయణకు మధ్య వివాదం జరుగుతున్న సంగతి తెలిసిందే. నిర్మాతల మండలి, దర్శకుల సంఘం సభ్యుల చొరవతో టైటిల్ సమస్యకు పరిష్కారం దొరికింది. ఇప్పుడు దర్శక నిర్మాత ఈ టైటిల్ ను అగ్ర నిర్మాత కెఎల్ నారాయణకు స్వచ్ఛందంగా ఇచ్చారు. ఈ మేరకు సుబ్బారెడ్డి మాట్లాడుతూ '2023లో 'వారణాసి' టైటిల్‌ను రిజిస్టర్ చేయించాను. ఆ పేరుతో ఓ కథపై పని ప్రారంభించాను. అయితే ఇదే టైటిల్ రాజమౌళి–మహేష్ బాబు కలయికలో వస్తున్న సినిమాకు అవసరమైందని తెలిసింది. తెలుగు సినిమా గౌరవాన్ని దృష్టిలో పెట్టుకుని, రాజమౌళి, మహేష్ బాబు కలయికలో భారీగా వస్తున్న ఈ సినిమాకు మంచి జరగాలని అలోచించి ఈ టైటిల్ ను వారికి ఇచ్చేయాలని నిర్ణయించుకున్నాను. టైటిల్ ఇచ్చినందుకు ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు, తీసుకోవాలనే ఆలోచన కూడా రాలేదు. ఈ టైటిల్ నాకు ఓ ఎమోషన్. దాన్ని అమ్మడం కోసం కాదు.. మంచి సినిమా కోసం ఇవ్వడం నాకు ఆనందంగా అనిపించింది' అని పేర్కొన్నారు.

## Cinema




దళపతి విజయ్ పూర్తి స్థాయి రాజకీయాల్లోకి అడుగుపెడుతూ, తాను నటించబోతున్న చివరి సినిమా 'జన నాయగన్' అని ప్రకటించారు. హెచ్. వినోద్ దర్శకత్వంలో వెంకట కె. నారాయణ దీనిని నిర్మించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు సంక్రాంతి కానుకగా విడుదల కావాల్సిన 'జన నాయగన్' సెన్సార్ ఇక్కట్ల కారణంగా అనుకున్న సమయంలో రిలీజ్ కాలేదు. దాంతో తెర మీద కంటే నిజ జీవితంలోనే ముందుగా జన నాయగన్ అనిపించుకున్నారు విజయ్. ఆ రకంగా ఆయన తమిళనాడు ముఖ్యమంత్రి అయిపోయారు. ఈ లోగా రివైజింగ్ కమిటీకి వెళ్ళిన 'జన నాయగన్' సినిమా 'ఎ' సర్టిఫికెట్ పొంది... గురువారం జనం ముందుకు వచ్చింది. తెలుగులోనూ దీనిని 'జన నాయకుడు' పేరుతో డబ్ చేశారు. మరి ఈ 'జన నాయకుడు' ప్రేక్షకులను మెప్పించాడో లేదో తెలుసుకుందాం. బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' చిత్రం రీమేక్‌గా 'జన నాయగన్' రూపుదిద్దుకుంటోందనే ప్రచారం మొదట్లో బాగా జరిగింది. ఆ సినిమా దర్శకుడు అనిల్ రావిపూడి ఈ విషయంలో వ్యూహాత్మక మౌనం పాటించినా... 'జన నాయగన్'కు సంబంధించిన ప్రమోషనల్ వీడియోస్ వచ్చినప్పుడు అది వాస్తవమనే విషయం జనాలకు అర్థమైంది. అయితే.. 'భగవంత్ కేసరి'లోని కోర్ పాయింట్‌ను తీసుకుని దర్శకుడు హెచ్. వినోద్ దానికి రాజకీయాంశాలను జత చేసి తయారు చేసిన కిచిడి ఈ 'జన నాయగన్'. వెట్రి కొండన్ (విజయ్) గిరిజన గ్రామం నుంచి వచ్చిన పోలీస్ ఆఫీసర్. అవినీతి, అక్రమాలను చీల్చిచండాడే నిజాయితీ పరుడతను. అలాంటి పోలీస్ అధికారి కొందరి కుట్ర వల్ల జైలు పాలవుతాడు. జైలులో ఉండగానే ప్రతిపక్ష నాయకుడిపై జరిగిన దాడిని అడ్డుకుంటాడు. దాంతో జైలర్ (గౌతమ్ వాసుదేవ మీనన్)కు అతని పట్ల సానుభూతి కలుగుతుంది. తల్లిని చివరి చూపు చూడటానికి వెట్రికి అవకాశం ఇస్తాడు. యాక్సిడెంట్‌లో చనిపోయే ముందు జైలర్ తన కూతురు విజ్జీ (మమితా బైజు)ని ఆర్మీ ఆఫీసర్ చేయమని వెట్రీ చేతిలో పెట్టి కన్నుమూస్తాడు. చిన్నప్పుడే తల్లి మరణంతో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విజ్జీని వెట్రీ ఆర్మీ ఆఫీసర్ చేయగలిగాడా? నిజాయితీ పరుడైన వెట్రీ ఎందుకు జైలుకు వెళ్ళాల్సి వచ్చింది? అధికారం కోసం అర్రులు చాచిన రోజా రంగస్వామి (ప్రకాశ్ రాజ్), దుర్మార్గుడైన హెమ్లర్ (బాబీ డియోల్)తో కలిసి ఎలాంటి దారుణాలకు పాల్పడ్డాడు? దానిని వెట్రీ ఎలా ఎదుర్కొన్నాడు? ఆ క్రమంలో అతనికి రిపోర్టర్ కాయల్ (పూజా హెగ్డే) ఎలా సాయం చేసింది? చివరకు వీరు రావణ కాష్టంగా మారిన రాష్ట్రంలో ఎలా శాంతిని నెలకొల్పారు? అనేది ఈ సినిమా కథ. 'భగవంత్ కేసరి' లోని బ్యాడ్ టచ్ – గుడ్ టచ్, ఉమెన్ ఎంపవర్ మెంట్ వంటి కీలకాంశాలను తీసుకుని, ప్రస్తుతం విజయ్‌కు ఉన్న ఇమేజ్ ను జత చేసి హెచ్. వినోద్ ఓ కొత్త కథను తయారు చేసుకున్నాడు. అందులో భాగంగా దేశాన్ని కులం, మతం, ప్రాంతం పేరుతో విడదీసి పబ్బం గడుపుకోవాలనే రాజకీయ నాయకులకు చురక అంటించే ప్రయత్నం చేశాడు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు విడుదల చేయాలనుకున్నారు కాబట్టి ఆ తరహాలోనే ఉత్తమ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోవాలనే సందేశాన్ని ఇవ్వాలనుకున్నారు.




OWNED, PRINTED AND PUBLISHED BY KARNAM BHASKAR RAO, PRINTED AT SHREYA SREE PRINTERS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST., T.S. PUBLISHED AT SREEJA SREE PUBLICATONS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST, T.S, RNI NO: APTEL/2012/47246 EDITOR : KARNAM BHASKAR RAO, Ph: 08542-222814, Cell: 9848997085